## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:87 | బుధవారం అక్టోబరు 22 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# శత్రువుకు వణుకు పుట్టించే

## 'తేలియాడే నగరం'.. 'విక్రాంత్' విశేషాలివే..!



దీపావళి పర్వదినాన ప్రధానమంత్రి నరేంద్రమోదీ గోవా తీరంలోని విమాన వాహక నౌక 'ఐఎన్ఎస్ విక్రాంత్'పై గడిపారు. యుద్ధ విమానాల టేకాఫ్‌లు చూస్తూ దేశభక్తి గీతాలు వింటూ నౌకాదళ సిబ్బందితో వేడుకలు చేసుకున్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన తొలి విమాన వాహక నౌక అయిన 'విక్రాంత్ 'ను మూడేళ్ల క్రితం స్వయంగా ప్రధాని మోదీ నే నౌకాదళంలో ప్రవేశపెట్టారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్‌కు నిద్ర లేని రాత్రులు మిగిల్చిన ఈ స్వదేశీ యుద్ధ నౌక సంగతులు తెలుసుకుందామా..!

**రూ.20వేల కోట్లతో అతిపెద్ద నౌక**

భారత్ పూర్తిగా దేశీయంగా నిర్మించిన తొలి విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ . దేశం ఇప్పటివరకు నిర్మించిన అతిపెద్ద నౌక కూడా ఇదే కావడం విశేషం. దీనికోసం భారత ప్రభుత్వం రూ.20వేల కోట్లను ఖర్చు చేసింది.
కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ సంస్థ నిర్మించిన 'విక్రాంత్'ను 2022లో ప్రధాని మోదీ నేవీలోకి ప్రవేశపెట్టారు.
దీంతో విమాన వాహక నౌకలు నిర్మించగల సామర్థ్యం ఉన్న 6వ దేశంగా భారత్ నిలిచింది. అంతకంటే ముందు అమెరికా, యూకే, రష్యా, ఫ్రాన్స్, చైనా ఈ జాబితాలో ఉన్నాయి. పేజి 2లో

## కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలను ఉపేక్షించం: హోం మంత్రి అనిత



అమరావతి: దురదృష్టవశాత్తు జరిగిన ఘటనల్ని రాజకీయ లబ్ది కోసం వాడుకోవా లనుకునేవారు.. దానిని ముందుకు తీసుకెళ్లలేరని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. శాంతిభద్రతలపై సీఎం సమీక్ష అనంతరం హోం మంత్రి మీడియాతో మాట్లాడారు. కులాల మధ్య చిచ్చుపెట్టే కుట్రలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. బాధితులకు న్యాయం చేసేందుకు, నిందితులను శిక్ష పడేందుకు కులం అవసరం లేదన్నారు. కందుకూరులో తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడుపై హత్య ఎంతో కిరాతకంగా జరిగిందని వెల్లడించారు. ఈ ఘటన.. ఆర్థిక లావాదేవీల్లో భాగంగా జరిగిందే అన్నారు. స్నేహితుల మధ్య ప్రారంభమైన చిన్న పాటి గొడవ కక్షసాధింపుల వరకూ వెళ్లిందని తెలిపారు. హత్య జరిగిన వెంటనే పోలీసులు స్పందించి నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసేందుకు సీఎం సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితుడికి త్వరితగతిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని కోరుకుంటున్నట్లు చెప్పారు.



## సుందర్ పిచాయ్ భారత్‌ను ఎంచుకున్నారు: నారా లోకేశ్

ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఏపీలో ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో తమిళనాడు శాసనసభలో చర్చ జరిగిన సంగతి తెలిసిందే. తమిళనాడుకి చెందిన సుందర్ పిచాయ్ సీఈవోగా ఉన్న గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించలేదని ప్రతిపక్షనేత ఒకరు ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఆయన భారత్‌ను ఎంచుకున్నారు' అని పోస్టు చేశారు. గూగుల్ ఏఐ హబ్ అంశాన్ని డీఎంకే, ఏఐఏడీఎంకే రాజకీయం చేస్తున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించవద్దంటూ పరోక్షంగా హితవు పలికారు.

## నెల్లూరు జిల్లాలో భారీ వర్షం..

**పాఠశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్**



నెల్లూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం నుంచి కురిసిన వర్షానికి నగరంలో పలు వీధులు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. భారీ వర్షాలపై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. పేజి 2లో

## ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

- విధి నిర్వహణ కోసం ఎందరో కుటుంబాలకు దూరం
- సమాజంలో శాంతిభద్రతలతోనే పెట్టుబడుల రాక
- పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల కఠిన వైఖరి
- ఈగిల్, శక్తి విభాగాల ఏర్పాటుతో ఆధునికంగా పోలీస్ శాఖ
- డ్రగ్స్,గంజాయి, ఎర్రచందనం ముఠాల ఆటకట్టేల కృషి
- పోలీస్ అమరుల దినోత్సవం సందర్భంగా చంద్రబాబు నివాళి






ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులేనని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విధి నిర్వహణ కారణంగా తమ కుటుంబంతో సరిగా గడపలేని పరిస్థితి వారిదని చెప్పారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని 6వ బెటాలియన్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పోలీసు అమరవీరుల స్తూపం వద్ద సీఎం నివాళు లర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి మాట్లాడారు. 1959 అక్టోబర్ 21న మన సీఆర్‌పీఎఫ్ దళాలు వీరోచిత పోరాటం చేశాయి. చైనా సైనికులపై పోరాడి 10 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ అమరవీరుల సంస్మరణ దినం నిర్విహించు కుంటున్నాం. వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ మనమంతా స్ఫూర్తి పొందుతున్నాం అన్నారు. సమాజంలో అలజడులు ఉంటే పెట్టుబడులు రావు. శాంతిభద్రతల విషయంలో రాజీపడకుండా పనిచేస్తున్నాం. నేరరహిత సమాజం కోసం అందరూ పనిచేయాల్సిన అవసరముందని సీఎం అన్నారు. సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సైబర్ నేరాలు, వైట్ కాలర్ నేరాలు పెరిగాయి. సీసీ కెమెరాలు, డ్రోన్లు, గూగుల్ టేకౌట్‌లు విస్తృతంగా ఉపయోగించుకోవాలి. పోలీసు యంత్రాంగానికి సీసీ కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయి. ఎవరు, ఎక్కడ, ఏ తప్పు చేసినా ఆధారాలతో పట్టుకునే పరిస్థితి రావాలి. పేజి 2లో

## పేర్ని నాని హద్దులు దాటారు.. చూస్తూ ఊరుకోం: మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం: తమ కుటుంబంపై నిందలు వేస్తే సహించేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆర్యవైశ్యులను వేధించడమే పేర్ని నాని పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేదల భూములు లాక్కోవడంలో పేర్ని నాని నిష్ణాతుడని దుయ్యబట్టారు. దినాల సత్రం భూముల్ని పేర్ని కబ్జా చేయలేదా? ప్రశ్నించిన వారిపై అత్యాచారం కేసులు పెట్టించలేదా? అని ప్రశ్నించారు. 'పేర్ని నాని హద్దులు దాటారు. ఇకపై చూస్తూ ఊరుకోం' అని హెచ్చరించారు.

## జగన్ డీఎన్ఏలోనే విధ్వంసం అనే విషం

## తెదేపా ఎమ్మెల్యే యరపతినేని



అమరావతి: ఏపీని ఐదేళ్లు పట్టి పీడించిన భూతం లేనందుకు రాష్ట్ర ప్రజలు రెట్టింపు ఉత్సాహంతో దీపావళి చేసుకున్నారని తెదేపా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. వైకాపా ఎన్ని కుట్రలు పన్నినా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఇక ఆగదనే నమ్మకం ప్రజల్లో కనిపించిందని చెప్పారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీకి, తమకు ఇక రాజకీయ భవిష్యత్తు లేదనే ఆందోళన వైకాపా నేతల మాటల్లో కనిపిస్తోందన్నారు. "ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినందునే వైకాపా 151 నుంచి 11కి పడిపోయింది. ఇంకా రప్పా రప్పా అని విర్రవీగితే వచ్చే ఎన్నికల్లో ఆ 11 కూడా రావు. వైకాపా నేతలు రాజకీయ పార్టీని కాకుండా ఓ దొంగల ముఠాను నడుపుతున్నారు. జగన్ కుట్రలను ప్రజలు గ్రహించి వైకాపాను 53 గ్రేడ్ సిమెంట్‌తో పాతరేసి మళ్లీ పైకి లేవకుండా చేశారు. పేజి 2లో

## పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా



- విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం
- అమరులను సంస్మరించుకోవడం మన విధి
- అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ
- నిజామబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భగా రేవంత్ నివాళి

పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. పేజి 2లో

## ఏపీలో ఉద్యోగులకు పెంచిన డీఏ చెల్లింపులపై ఇచ్చిన ఆదేశాల్లో మార్పులు

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులకు పెంచిన డీఏ చెల్లింపులపై ఇచ్చిన ఆదేశాల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రిటైర్ మెంట్ సమయంలో డీఏ బకాయిలు కలిపేలా నిన్న ఇచ్చిన జీవోలో ప్రభుత్వం మార్పులు చేస్తూ సవరణ జీవో విడుదల చేసింది. డీఏ బకాయిల్లో 10 శాతాన్ని 2026 ఏప్రిల్‌లో చెల్లించాలని, మిగిలిన 90శాతం బకాయిలు తదుపరి 3 వాయిదాల్లో చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఓపీఎస్ ఉద్యోగుల డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాకు జమ చేయాలని, సీపీఎస్, పీటీడీ ఉద్యోగులకు 90 శాతం బకాయిలు నగదుగా ఇవ్వాలని నిర్ణయించింది.

డీఏ మంజూరు జీవోలో సవరణలపై ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీజేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ హర్షం వ్యక్తం చేశారు. నిన్న ఇచ్చిన జీవోలోని ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్‌కు కృతజ్ఞతలు చెప్పారు. డీఏ జీవోలో సవరణలపై ఏపీ జేఏసీ అమరావతి సంఘం ఛైర్మన్ బొప్పరాజు హర్షం వ్యక్తం చేశారు.

# వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు.

## జగన్ డీఎన్ఏలోనే విధ్వంసం అనే విషం

మొదటి పేజీ తరువాయి

వైకాపా, జగన్ డీఎన్ఏలోనే విధ్వంసం అనే విషం ఉంది. ఏ శాస్త్రవేత్త, వైద్యుడు కూడా మందు కనిపెట్టని ఈ విషం.. వైద్యానికో, ఆపరేషన్‌కో నయమయ్యేది కాదు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ప్రజలే వైద్యులుగా మారి ఆ విషం మళ్లీ రాష్ట్రానికి రాకుండా చూడాలి. గూగుల్ డేటా సెంటర్‌తో వైకాపా నేతల పిల్లలు కూడా బాగుపడతారని తెలిసినా విషం చిమ్ముతున్నారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం నుంచి దృష్టి మళ్లించేందుకే నకిలీ మద్యాన్ని సృష్టించేందుకు కుట్ర పన్నారు. అధికారం, డబ్బు కోసం తల్లి, చెల్లితో పాటు ఎవరి మధ్య అయినా చిచ్చు పెట్టేందుకు జగన్ వెనుకాడరు. ఏపీ, అమరావతిపై విషం చిమ్మడం ఇకనైనా మానుకోకపోతే వైకాపాకు మళ్లీ చావు దెబ్బ తప్పదు" అని యరపతినేని హెచ్చరించారు.

# నెల్లూరు జిల్లాలో భారీ వర్షం..

మొదటి పేజీ తరువాయి

పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో ఎలాంటి సహాయం కావాలన్నా.. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్లు 0861-2331261, 7995576699 సంప్రదించాలన్నారు.

**రహదారులు జలమయం..**

నగరంలోని గాంధీబొమ్మ, సుబేదారుపేట, వీఆర్సీ, కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్, కొండాయపాలెం గేట్, వాహబ్ పేట, శివప్రియ సెంటర్ ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై మోకాలిలోతు నీరు నిలిచింది. కాలువలు, రోడ్లు ఏకం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం నీటితో కలిసి మురుగునీరు రోడ్లపై చేరడంతో పాదచారులు అసౌకర్యానికి గురయ్యారు. సండేమార్కెట్ వీధిలో నీటి ఉధృతికి రోడ్డు పక్కన నిలిపిన ద్విచక్ర వాహనాలు పడిపోయాయి. నగరంలోని పలు అండర్ బ్రిడ్జిల కింద వర్షం నీరు చేరింది.

## సీపీఐ ఏపీ కార్యదర్శిగా ఈశ్వరయ్య

**సదా మీకోసం అక్టోబర్ 19 :**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన జి.ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న రామకృష్ణను చండీగఢ్‌లో జరిగిన జాతీయ మహాసభల్లో జాతీయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఆగస్టులో ఒంగోలులో జరిగిన రాష్ట్ర మహాసభల్లో నూతన కార్యదర్శి ఎన్నిక జరగాల్సి ఉండగా భిన్నాభిప్రాయాలు రావడంతో వాయిదా వేశారు. జాతీయ మహాసభలు ముగిసిన తర్వాత రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటామని సీపీఐ అగ్రనాయకత్వం అప్పుడు ప్రకటించింది. ప్రస్తుతం జాతీయ మహాసభలు ముగియడంతో రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకున్నారు. విజయవాడలో జరిగిన సీపీఐ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈశ్వరయ్యను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రకటించారు. సీపీఐ ఏపీ నూతన కౌన్సిల్ 102 మందితో ఎన్నికవ్వగా.. 33మందిని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# శత్రువుకు వణుకు పుట్టించే

## 'తేలియాడే నగరం'.. 'విక్రాంత్' విశేషాలివే..!

మొదటి పేజీ తరువాయి

**ఆ వార్ హీరో పేరు మీదుగా..**

ప్రస్తుత విక్రాంత్‌కు పూర్వం భారత నౌకాదళంలో ఇదే పేరుతో ఒక విమాన వాహక నౌక ఉండేది. అది 1971 నాటి భారత్-పాక్ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది.

తూర్పు పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్)లోని చిట్టగాంగ్, కాక్స్ బజార్, ఖుల్నా వంటి నగరాలపై దాడి చేసింది. పాక్ నౌకాదళాన్ని దెబ్బతీయడంలో, తూర్పు పాకిస్థాన్‌కు సరఫరాలను అడ్డుకోవడంలో సాయపడింది.

ఆ విమాన వాహక నౌకకు నివాళిగానే ఈ స్వదేశీ యుద్ధ నౌకకు 'ఐఎన్ఎస్ విక్రాంత్' అని పేరు పెట్టారు. విక్రాంత్ అంటే ధైర్యవంతులు, విజయులని అర్థం.

**తేలియాడే నగరంలా..**

ఈ నౌక 262 మీటర్ల పొడవు, 62 మీటర్ల వెడల్పుతో 43,000 టన్నుల బరువు ఉంది. ఇది గంటకు 28 నాట్స్ వేగంతో ఏకధాటిగా 7,500 నాటికల్ మైళ్లు ప్రయాణించగలదు.

దీన్ని సముద్రంపై తేలియాడే నగరంగా పిలుస్తారు. ఇందులో మొత్తం 2,400 కంపార్టుమెంట్లు నిర్మించారు. ఇక్కడ 1,600 మంది సిబ్బంది సౌకర్యవంతంగా ఉండొచ్చు. మహిళా ఆఫీసర్లకు ప్రత్యేక క్యాబిన్లు ఉన్నాయి.

# ప్రజల రక్షణ కోసం ముందుండేది పోలీసులే

మొదటి పేజీ తరువాయి

ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రగ్స్, గంజాయి స్థావరాలను గుర్తించి ధ్వంసం చేస్తున్నాం. స్మగ్లింగ్‌ను పోలీసులు అరికడుతున్నారు. ఎర్రచందనం దొంగల ఆట కట్టిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడవద్దు ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా. ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలు సైతం పణంగా పెడుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణచివేయడంలో పోలీసులు మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రజల కోసం పరుగులు పెడుతూ విధులు నిర్వహిస్తున్నారు. తమ సంతోషాన్ని త్యాగం చేసి పోలీసులకు సహకరిస్తున్న కుటుంబసభ్యులకు సెల్యూట్ చేస్తున్నా. పోలీసులంటే కఠినంగా ఉంటారను కుంటారు. కానీ మానవత్వంతో వ్యవహరించేది వాళ్లే. విజయవాడలో పిల్లలు చెప్పులు లేకుండా వెళ్తుంటే పెనమలూరు హెడ్‌కానిస్టేబుల్ చెప్పులు కొనిచ్చారు. ప్రజలు ఆస్తులు కాపాడాలనే తపన పడే సిబ్బంది ఉన్నారు. మానవత్వంతో స్పందించే పోలీసు అధికారులు ఉన్నారని ఈ సందర్భంగా వివరించారు. క్రిమినల్స్ సైబర్ టెక్నాలజీలో అప్డేట్ అవుతున్నారు. వారి కంటే ముందుండకపోతే నేరాలను కట్టడి చేయలేం. గూగుల్ పెట్టుబడులు రాష్ట్రంపై నమ్మకంతోనే విశాఖకు వచ్చాయి. ప్రాణం తాత్కాలికం.. చేసే పని శాశ్వతం. సమాజంలో అశాంతి సృష్టించడానికి రాజకీయ ముసుగులో కొత్త నేరాలు చేస్తున్నారు. రాజకీయ కుట్ర, ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోంది. సోషల్ మీడియా పెద్ద ఛాలెంజ్‌గా మారింది. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. దీనివల్ల ఎంతో మంది కుమిలిపోతున్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.. నేరస్థులపై కఠినంగా ఉండాలి. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దు. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి. ప్రభుత్వానికి, ప్రజలకి అండగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. పోలీసులకు బీమా కల్పించి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. హోంగార్డులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇస్తాం. పోలీసులకు డీఏలతో పాటు సరెండర్ లీవులు

ఇస్తున్నాం. 6,100 మంది కానిస్టేబుళ్లను నియమించాం. 2047 నాటికి దేశంలో ఏపీ నంబర్ 1గా ఉండాలి. అన్ని రకాల భద్రత ఉంటేనే ఇది సాధ్యం అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా

మొదటి పేజీ తరువాయి

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు.

ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. ఒటో్బ్రెడా 76 ఎంఎం గన్స్, ఏకే-630 క్లోజిన్ ఆయుధ వ్యవస్థలు, ఆధునిక సెన్సర్లు ఇందులో ఉన్నాయి. శత్రు వైమానిక, క్షిపణి దాడులను తట్టుకునే బహుళ అంచెల రక్షణ వ్యవస్థ దీని సొంతం.అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ



దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది.సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. రెండేసి కీలక విభాగాలను సైతం సమర్థవంతంగా నడిపిస్తున్న మహిళా ఐపీఎస్ అధికారులను చూసి తెలంగాణ గర్విస్తోందన్నారు. సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాం. విధినిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం.మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్ గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఒలంపియన్, బాక్సర్ నిఖత్ జరీన్, వరల్డ్ కప్ విన్నర్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ కు డీఎస్పీగా ఉద్యోగాలు ఇచ్చి తెలంగాణ పోలీసుల ప్రతిష్టతను పెంచాం.ముఖ్యంగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి అత్యంత ప్రాధాన్యతో కూడిన అంశం.ఈ విషయంలో మా ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ పోలీసు శాఖ మా అందరిలో స్ఫూర్తి నింపుతోంది.సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిన ఈ కాలంలో పోలీసుల ప్రతి అడుగు, మాట జాగ్రత్తగా ఉండాలి.'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే,చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్య పాలనలో ప్రజల హక్కులను కాపాడుతూ, వారి సమస్యలను తెలియజేసేందుకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తూనే, ఈ సందర్భంలో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఎంతో సున్నితంగా వ్యవహరించాలి. సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం పటిష్టమైన శాంతిభద్రతలతోనే అభివృద్ధి సాధ్యం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్

● విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు మరువలేనివి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జనసముద్రం న్యూస్ అక్టోబర్:21

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు ఈ రోజు హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కలెక్టర్ ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులతో పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడూ పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే



రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారని ఎండ వాన పగలు రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులతో పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టిన రోజు ఇదని తెలిపారు ఈ సమరంలో10మంది జవాన్లు అమరులయ్యారని1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్పిఎఫ్ జవాన్లు దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శన%శీ% పోలీసుల త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా భౌతిక రక్షణ నుండి సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో సేవాభావంతో పని చేస్తుందని అన్నారు విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివని చెప్పారు అమర వీరులయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 191 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ చదివి వినిపించారు అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్పీ తో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేందర్ డిఎస్పీలు చంద్రభాను రెహమాన్ మల్లయ్యస్వామి రవీందర్ రెడ్డి సతీష్ కుమార్ ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ సీఐలు ఆర్ఐలు ఎస్సైలు పోలీస్ కార్యాలయ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడి ని అభినందించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల అక్టోబర్ 22 జన సముద్రం జిల్లా ప్రతినిధి



గొల్లపల్లి మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాఘవపట్నంలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న డి.మల్లేష్ బాటని విభాగం లో ఇథనోమిడిసినల్ ప్లాంట్స్ పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ పాల్గొన్నారు.

# పెన్షనర్ల ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం

జగిత్యాల అక్టోబర్ 21 జన సముద్రం జిల్లా ప్రతినిధి



తెలంగాణ పెన్షనర్ల సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దీపావళి సమ్మేళనం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ పండుగలు -సంప్రదాయాలపై టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ప్రసంగించారు.అనంతరం జిల్లా లో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 12 మంది రిటైర్డ్ ఉద్యోగులకు దీపావళి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్,అసోసియేట్ అధ్యక్షులు బొల్లం విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి. హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, సత్యనారాయణ,ఎం.డీ.యాకూబ్,పి.అశోక్ రావు,సంయుక్త కార్యదర్శులు విఠల్, కట్ట గంగాధర్,జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షులు మురళి,రాయికల్ అధ్యక్షులు వై. వేణు గోపాల్ రావు,ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్,మల్యాల అధ్యక్షులు ఎం. డీ.యా కూబ్, కార్యదర్శి వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు

జగిత్యాల అక్టోబర్ 21 జన సముద్రం జిల్లా ప్రతినిధి



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అమరవీరుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,దేశ భద్రత,సమగ్రత, సమైక్యతకోసం అసువులు బాసినపోలీసు సిబ్బందికి దేశం తరపున అంకిత భావంతో ఘననివాళులు అర్పిస్తున్నం అన్నారు.పోలీసు స్మారకంపై అమరుల పేర్లు 130కోట్ల దేశవాసుల మనోభావాలకు ప్రతీకలు పోలీసు అమరవీరులు ప్రతి రక్తపు బిందువూ దేశ ప్రగతికి బాటలు వేసింది అమరవీరుల త్యాగాల ఫలితంగా మనమంతా ప్రశాంతంగా నిద్రపోతున్నాం పండుగల్లో కూడా పోలీసులు నిర్విరామంగా పనిచేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పోచామల్లు, నారేందుల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అంజన్న, వేముల దేవరజం, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ , కొత్తాకొండ బాలన్నా, బాషెట్టి ప్రభాకర్, ఎడమల వెంకట్ రెడ్డి,ఒడ్డపెళ్ళి మురళి, గడసు భుమన్న, కృష్ణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో దిగుబడి అధికం

● జిల్లా కలెక్టర్ కె హైమావతి

జనసముద్రం న్యూస్, కోహెడ అక్టోబర్ 21 ( కోహెడ ప్రసాదరావు)

పంటల మార్పిడి చేయటం వలన భూసారం తగ్గకుండా దిగబడి అధికంగా పొందే అవకాశాలు మెండుగా ఉంటాయని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేటలో మంగళవారం జాతీయ నూనె గింజల పథకం( ఎన్ ఎం ఈ ఓ- ఓ ఎస్) పొద్దుతిరుగుడు విత్తనాల పంపిణీ కార్యక్రమం(2025-26) లో ఆమె పాల్గొని ప్రసంగించారు. అక్కన్న పెట రైతువేదికలో 100 శాతం సబ్సిడీ తో 253 మంది రైతులకు 500 ఎకరాలకు సాగు చేసేందుకు పొద్దుతిరుగుడు విత్తనాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కే లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు, రైతులు





పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నూనె గింజల సాగును పెంపొందించడానికి వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు తో కొన్ని ప్రాంతాలు గుర్తించారని తెలిపారు . ముఖ్యంగా పొద్దుతిరుడుకు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత వాతావరణం అనువైనదిగా భావించి ఎంపికచేశారు. ఒకటే వరి సాగు చేయడం ద్వారా భూమిలో సారం తగ్గుతుందని రైతులు పంట మార్పుడి చెయ్యాలనీ తెలిపారు. నూనె గింజలను వేరే దేశాలనుండి మనం దిగుమతి చేసుకుంటున్నాం మన రైతులు ఇక్కడే పండిస్తే మనమే ఎగుమతి చేసేలా రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం. మన ప్రాంతాల్లో వాతావరణ పొద్దుతిరుగుడు అనుకూలం ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో విత్తనాలు పంపిణీ చేస్తుందని అన్నారు. 1 హెక్టర్ భూమికి 5 కిలోల విత్తనాలు అందజేయడం వల్ల లాభంతో పాటు 90 రోజుల పంట, తక్కువ నీటితో పండించవచ్చు. యాజమాన్య పద్ధతిలో ప్రభుతం నుండి ప్రోత్సాహం అందిస్తున్నారు కావున వరి కాకుండా వేరే పంటలను మార్పిడి చెయ్యాలని రైతులకు తెలిపారు. పొద్దుదిరుగుడు పంటలో ఎలాంటి సందేహాలు ఉన్నట్లయితే ప్రసిద్ధ ఎఫ్ పి ఓ లను సంప్రదిస్తే అన్ని నివృత్తి చేస్తారని తెలిపారు.

# తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

● అక్టోబర్ 25 తో ముగియనున్న సర్వే

జనసముద్రం న్యూస్ అక్టోబర్:21




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 సిటిజన్ సర్వేను చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలియ చేశారు

# గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ నేషనల్ గ్రూప్ సాంగ్ కాంపిటీషన్ - 2025

● బిభారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంతం జాతీయ బృంద పాటల పోటీని ఘనంగా నిర్వహించారు

మహబూబాబాద్ జిల్లా జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21

మహబూబాబాద్ జిల్లాలో హైదరాబాద్, అక్టోబర్ 18, 2025 – భారత వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంతం జాతీయ సమూహ పాటల పోటీ – 2025ను హైదరాబాద్ కూకట్పల్లిలోని ఇందిరా చంద్రశేఖర్ ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించింది. ఈ పోటీలో హిందీ/ సంస్కృతం /ప్రాంతీయ భాష/ జానపద పాటలపై దృష్టి సాధించి దక్షిణ ప్రాంతీయ విభాగంలో నగరం మరియు పట్టణ స్థాయిలలోని వివిధ పాఠశాలలు మరియు కళాశాలల నుండి పాల్గొనడం జరిగింది. ఫ్రంట్ లెవల్ కంప్లీషన్లో గీతాంజలి హై స్కూల్



మహబూబాబాద్ పాఠశాలకు చెందిన మొత్తం 8 మంది పిల్లలు పోటీలో పాల్గొన్నారు. ఎన్జిఎస్సి (నేషనల్ గ్రూప్ సాంగ్ కాంపిటీషన్) ఆధ్వర్యంలో భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పిల్లల్లో ఉన్న పట్టుదల ఎంతో చాలా బలమైనది అని పిల్లల్ని అభినందించారు అనంతరం గీతాంజలి స్కూల్స్ డైరెక్టర్ కోనకంచి రామకృష్ణ గారు పిల్లలకి పుష్పగుచ్చం తో సర్టిఫికెట్స్ మరియు షీల్డ్స్ ప్రధానం చేశారు మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు మీ యొక్క పట్టుదల వదలకుండా ఇంతటి విజయానికి పునాదిగా ఉంటారని మిమ్మల్ని అభినందిస్తున్న భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని మీ తల్లిదండ్రుల యొక్క ఉపాధ్యాయుల యొక్క ఆశయాలను చేరుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మమత ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ మరియు గైడ్ టీచర్ మాధవి ఉపాధ్యాయ బృందం పాల్గొని పిల్లల్ని అభినందించారు.

# సత్యనారాయణ స్వామి పూజాలో పాల్గొన్న గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.21) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని జియాపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ మన్నే బాలరాజు గృహమునందు సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీబీనగర్ మాజీ ఎంపీపీ,జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు.ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎరుకల బాలకృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మన్నె వెంకటేష్,లక్ష్మీనారాయణ,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన...

- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపియస్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21**





మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయం, ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ.. విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి. పోలీస్ ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం లో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన...జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపియస్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ - ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన ఆర్మీ పై దొంగ దాడి చేసి 10 మందిని జవాన్ లను హతమార్చిందని, ఆ రోజు నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం అన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో గతంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేదని, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ అనేక మంది జవాన్లను కోల్పోవడం జరిగిందన్నారు. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో 191-మంది జవాన్లు వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 5- మంది ఉన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉండగలుగుతున్నాం అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిధిలాల క్రింద చిక్కుకు పోయిన మృతదేహాలను వెలికి తీసి, తమ ధైర్య సహసాలను చాటుకున్నారు అన్నారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలను ఉద్యేశించి మాట్లాడుతూ.. వారి కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకై ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, సైబర్ నేరాలు, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ.. పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. అమరవీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు తిరుపతి రావు, కృష్ణకిషోర్, గంద్రతి మోహన్, ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, సీఐలు, ఆర్.ఐలు ఎస్.ఐ అధికారులు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.

# వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

- రైతుల్ని కోరిన జిల్లా కలెక్టర్

**జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 21: (కోహెడ ప్రసాదరావు)**



రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని తద్వారా మద్దతు ద్వారా పొందవచ్చునని జిల్లా కలెక్టర్ కె హైమావతి రైతులకు సూచించారు. సిద్దిపేట జిల్లా అక్కన్న పేట మండలంలోని అంతక్కపేట గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అడ్తి వ్యాపారుల వద్ద విక్రయిస్తే మద్దతు ధర పొందలేరని పైగా తూకంలో మోసం వంటి వాటి వల్ల రైతులు నష్టపోతారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత సిబ్బంది త్వరితగతిన కొనుగోలులను చేపట్టాలని సూచించారు. తేమశాతం రాగానే గన్నిలలో నింపి లారీలలో లోడ్ చెయ్యాలని అన్నారు. కొనుగోలు కేంద్రం లో అన్ని సౌకర్యాలు ఉండాలని తూకం లో ఎలాంటి తేడా రావద్దని సెంటర్ సిబ్బందికి తెలిపారు. గన్ని బ్యాగులు ప్రతిరోజూ చెక్ చేసుకుని డ్యామేజ్ ఉంటే అధికారులకు రిపోర్ట్ చెయ్యాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ జరపాలని అధికారులను ఆదేశించారు.

# మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కటినంగా శిక్షించాలి......

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్...

గొట్టిపాముల బాబురావు.

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



వరంగల్ జిల్లాలోని కరీమాబాద్ ఉర్సు దర్గా వద్ద గల ఆటోస్టాండ్ దగ్గర ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా పూలే గారి విగ్రహంను ద్వంసం చేసిన దుండగుల పై కఠిన చర్యలు తీసుకోవాలని గొట్టిపాములు బాబురావు పోతన ప్రమోద్ కుమార్ మాటూరి అశోక్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప వ్యక్తుల విగ్రహలను ద్వ%శీ%సం చేసేన వారి పైన పి డి యాక్ట్ నమోదు చేయాలనీ ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు వెంటనే మరో పూలే విగ్రహంను ఏర్పాటు చేయాలనీ అధికారులను పేర్కొన్నారు ఇలాంటి ఘటనలు మళ్ళీ పున రావృతం కాకుండా కుండా పోలీస్ అధికారాలు కఠినమైన చర్యలు చేపట్టాలన్నారు లేని పక్షంలో బీసీలతో కలిసి పెద్ద ఎత్తున చలో కరీమాబాద్ ప్రోగ్రాం చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొత్త బాలరాజ్ దేవరకొండ నరసింహ చారి పిట్టల బాలరాజ్ ఎ ఐ టి సి రాష్ట్ర నాయకులు ఎండి ఇమ్రాన్ శ్రీరామ్ బాలరాజు రాచమల రమేష్ శ్యామల గోపి సంజీవ మొదలగు వారు బీసీ ప్రతినిధులు పాల్గొని హెచ్చరించారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి:

- జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్
- ఈనెల 25 తో ముగియనున్న సర్వే

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21 :**



తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని జిల్లా పౌరసంబంధాల అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www. telangana. gov. in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సిందిగా అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మార్కండేయ పద్మశాలి నూతన సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక....

- పద్మశాలి సంఘం అధ్యక్షుడు
- కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానం....

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



ఇబ్రాహీంపూర్ గ్రామ లో శ్రీ మార్కండేయ పద్మశాలి నూతన సంఘం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో సంఘం ఉద్దేశ్యాలు విధివిధానాలు రూపకల్పన చేసి కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది పద్మశాలి సంఘం అధ్యక్షుడు గా సామల కనకరాజు నేత, ఉపాధ్యక్షులు గా ఎర్రగుంట హరినాథ్ నేత, కోశాధికారిగా సామల నాగరాజు నేత, కార్యదర్శిగా సామల శ్రవణ్ కుమార్ నేత, సంయుక్త కార్యదర్శిగా సామల శివప్రసాద్ నేత సలహాదారులుగా గడ్డం నర్సింహులు నేత గారిని గ్రామ పద్మశాలి కుల బాంధవ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరిని భువనగిరి పట్టణం పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బిక్షపతి ఆధ్వర్యంలో వారికి ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పద్మశాలి కులస్తులు అందరూ పాల్గొనడం జరిగింది

# ఘనంగా దీపావళి వేడుకలు

- దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు
- గృహాల్లో కేదారేశ్వర నోములు
- పెద్ద సంఖ్యలో టపాసుల విక్రయాలు

**జనసముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 21: ( కోహెడ ప్రసాదరావు)**






దీపావళి పండుగ వేడుకలు గ్రామీణ ప్రాంతాల్లో ఆనందోత్సవాల మధ్య జరిగాయి. వ్యాపార సంస్థల్లో ధనలక్ష్మీ పూజలు, గృహాల్లో కేదారేశ్వర వ్రతము లను భక్తిశ్రద్ధలతో నిర్వహించకున్నారు. సిద్దిపేట జిల్లాలోని అన్ని గ్రామాల్లో దీపావళి పండుగ సంబరాలు వైభవంగా జరిగాయి.మంగళవారం రోజున ఆశ్వీయుజ బహుళ అమావాస్య పర్వదినం పురస్కరించుకొని కేదారేశ్వర వ్రతాలు అనాదిగా వంశపారంపర్యముగా వస్తున్న వారు తమ ఇళ్లల్లో కేదారేశ్వర వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ప్రతి సంవత్సరము ఈ వ్రతాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ గా వస్తున్న వారు ఉదయము నుండి ఉపవాస దీక్షతో ఉండి సాయంత్రం వేళలో వ్రతాన్ని నిర్వహించి ,అనంతరం భోజనం చేయటం సంప్రదాయంగా వస్తున్నది. ఈ కోవలో పల్లె ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. సోమవారం నరక చతుర్దశి సందర్భంగా మంగళ హారతులు స్వీకరించి,భోగి స్నానాలు ఉదయాన్నే ఆచరించారు. కొత్త అల్లుళ్లను అత్తగారింటికి ఆహ్వానించి భోగి స్నానాలు ఆచరింపజేసి కట్న కానుకలను సమర్పించారు. సోమవారం సాయంత్రం అమావాస్య ప్రవేశంతో వ్యాపార సంస్థల్లో ధనలక్ష్మీ పూజలను నిర్వహించారు. దుకాణములలోను, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలలోనూ ధనలక్ష్మి పూజా కార్యక్రమాల్ని వైభవంగా నిర్వహించుకున్నారు. సోమ మంగళవారములలో టపాసుల విక్రయాలు జోరుగా సాగాయి. కూరగాయల దుకాణాల్లాగా మండల కేంద్రాల్లో టపాసుల విక్రయ కేంద్రాలు విరిసాయి. పెద్ద ఎత్తున విక్రయాలు సాగాయి. టపాసుల ధరలు ఆకాశాన్ని అంటాయని ప్రజలు చర్చించుకున్నారు. తప్పని పరిస్థితులలో అధిక ధరలకైనా చెల్లించి టపాసులను కొనుగోలు చేసి తమ ఇండ్ల వద్ద కాల్చి సంబరాలు జరుపుకున్నారు . దీపావళి పండుగ సందర్భంగా ఇండ్ల ను విద్యుత్ దీపాలతో అత్యంత కాంతివంతంగానూ, సుందరంగాను అలంకరించారు. ఇండ్ల ముందు మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. పిండి వంటలతో భోజనాదులు గావించారు. దీపావళి పండుగ సందర్భంగా పల్లెల్లో పండుగ వాతావరణం ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది.

# పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు.

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (అక్టోబర్ 21)**





జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని అమరులైన పోలీసులకు ఘన నివాళి అర్పించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీస్ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. శాంతిభద్రతల కోసం పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని .ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు...

# ప్రమాదకరంగా మూలములకు రోడ్డు కృంగి పెద్ద గోతులతో వాహనదారులకు బాటసారులకు ఇక్కట్లు

**జనసముద్రం న్యూస్ అక్టోబర్:21**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రం నుండి సీతంపేట బంజారా వైపు వెళ్లే రహదారి ఎద్దుల వాగు బ్రిడ్జి ప్రాంతంలో మూల మలుపు తిరిగే రోడ్డు కృంగి గుంతలు పడి వాహనదారులకు బాటసారిలకు ప్రమాదకరంగా మారింది చీకటి పడితే చాలు ప్రమాదం అంచున ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ప్రజలది కనీసం అధికారులు సూచనల బోర్డులు గాని ప్రత్యాన్మయ ఏర్పాట్లు గాని చెయ్యకపోవడంతో వాహనదారులు బాటసారిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని ఈ సమస్యను వెంటనే గుర్తించి మూల మలుపు రోడ్డు మరమ్మత్తులు చేపడతారని ప్రజలు ఎదురుచూస్తున్నారు

# పీర్లకొట్టముకు చెందిన విలువైన వక్ఫ్ భూమిని పరిరక్షించుటకు తగు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత
- మొహమ్మద్ షరీఫ్ మాజీ జిల్లా వక్ఫ్ కమిటీ మెంబర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.21) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని జియాపల్లి గ్రామంలో వక్ఫ్ భూమి పరిరక్షణ కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన మొహమ్మద్ షరీఫ్.మంగళవారం రోజున మొహమ్మద్ షరీఫ్ మాజీ జిల్లా వక్ఫ్ కమిటీ మెంబర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము మరియు భువనగిరి ఆర్డిఓ కార్యాలయంలో వక్ఫ్ కి చెందిన విలువైన భూమిని పరిరక్షించుటకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ



సందర్భంగా మొహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ జియాపల్లి గ్రామములోని స.నెం.206 విస్తీర్ణము ఎ.9.06 గుంటల పీర్లకొట్టము వక్ఫ్ భూమి కలదు.ఇట్టి భూమిని ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుటకు ప్రయత్నిస్తూ,ఇట్టి భూమిలో గల సుమారు 200 ట్రాక్టర్ల మట్టిని అక్రమంగా తీసుకో వెళ్ళినారు.ఇట్టి విషయము తెలిసిన నేను గ్రామములో విచారించగా,ఎవ్వరు సమాదానం చెప్పడం లేదు.ఈ విధంగా పీర్లకొట్టానికి సంబంధించిన వక్ఫ్ భూమిని అక్రమంగా ఆక్రమించుటకు ప్రయత్నిస్తున్నారు. గతంలో సదరు భూమిని అక్రమంగా ఆక్రమించుకొని పట్టాదారు పాసుబుక్కులు పొందిన వ్యక్తి అయిన మన్నె ధర్మయ్య పట్టాదారు పాసుబుక్కులు రద్దు చేయమని జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరికి నవంబర్.9.2020న వినతి పత్రం అందజేయడం జరిగింది.కానీ దీని పై ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకొలేదు.వక్ఫ్ భూమిలో గల మట్టిని తీసుకెళ్ళిన వారిపై మరియు ఇట్టి భూమిని అక్రమంగా ఆక్రమించుకొనుచున్నవారిపై తగు చర్యలు తీసుకొని,పీర్లకొట్టముకు చెందిన విలువైన వక్ఫ్ భూమిని పరిరక్షించుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగిందని వారు సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో జియాపల్లి గ్రామస్తులు సయ్యద్ అంజద్, సయ్యద్ కరీం, సయ్యద్ షరీఫ్,మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సదర్ వేడుకలు

- పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.21) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా యాదవ సంఘం అధ్యక్షుడు రాజబోయిన యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్‌ను 1946 లో హైదరాబాద్‌లోని నారాయణగూడ వైఎంసిఎలో దివంగత సాలంద్రి న్యాయమ్ చౌదరి మల్లయ్య యాదవ్





ప్రారంభించారు.కాలక్రమేణా హైదరాబాద్‌లోని అనేక ఇతర ప్రాంతాలలో చౌదరి సదర్‌లను నిర్వహించినప్పటికీ, నారాయణగూడ వైఎంసిఎ సదర్ (రెడ్డి మహిళా కళాశాల సమీపంలో) దాని చరిత్ర మరియు ప్రజాదరణ కారణంగా అత్యధిక జనాన్ని ఆకర్షిస్తుంది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ యాదవ్,అబ్బసాని సత్యనారాయణ,అబ్బసాని ఆంజనేయులు, లంబ రాములు యాదవ్, మామిండ్ల చిత్తరి యాదవ్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గాజుల వీరేందర్ యాదవ్, కృష్ణ యాదవ్,అబ్బాసాని పొన్నయ యాదవ్, నుచ్చు మల్లేష్ యాదవ్,లంబ సత్యనారాయణ యాదవ్, లంబ శ్రీనివాస్ యాదవ్,మామిండ్ల యాదగిరి యాదవ్,మేకల జగన్ యాదవ్, బత్తుల నరేష్ యాదవ్,మనుక శివకుమార్ యాదవ్, దాసరి గణేష్ యాదవ్, కన్నె శంకర్ యాదవ్,వేల్పుల శివకుమార్ యాదవ్, బోయిన శ్రీనివాస్ యాదవ్,లంబ హరినాథ్ యాదవ్, అందేల అభిలాష్ యాదవ్, అంకం సురేష్ యాదవ్,అంకం రాజు యాదవ్, అంకం శ్రీనివాస్, వేల్పుల కరుణాకర్ యాదవ్, గోదా లక్ష్మణ్ యాదవ్,గోదా శివ యాదవ్, గాజుల కృష్ణ యాదవ్,లింగయ్య యాదవ్, వేల్పుల నర్సింగ్ రావు యాదవ్,మనుక కిరణ్ యాదవ్, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# యువత నేతాజీ బాటలో నడవాలి

- శంతన్ రామరాజు,జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి....

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో రైల్వే స్టేషన్ దగ్గర 82వ రాష్ట్రీయ ఆజాద్ హింద్ ఫౌజ్ దివస్ వేడుకలను మంగళవారం రోజున నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి వివేక్ ఆధ్వర్యంలో మానుకోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శ్రీ శంతన్ రామరాజు హాజరై ఆజాద్ హింద్ ఫౌజ్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ “1943 అక్టోబర్ 21న నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు దేశానికి స్వాతంత్ర్యం ప్రకటించి ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సింగపూర్‌లో జెండా ఆవిష్కరణ చేశారు. ఆయన ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని జర్మనీ, జపాన్ సహా దాదాపు పది



దేశాలు అధికారికంగా గుర్తించాయి. ఇది భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో గర్వించదగిన ఘట్టం. నేతాజీ బ్రిటిష్ వారిని ఎదుర్కొని స్వాతంత్ర్యం సాధించాలంటే యుద్ధమే మార్గమని నమ్మిన వ్యక్తి. ఆయన రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ, జపాన్ వంటి దేశాలతో మైత్రి కుదుర్చుకొని భారత స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా కృషి చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. అయితే, నేటి యువతలో కొంతమంది మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. నేతాజీ కన్న కలలను నిజం చేయాలంటే యువత ఆయన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధి కోసం కృషి చేయాలి” అని ఆయన పిలుపునిచ్చారు. నేతాజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ప్రభుత్వపు మొట్టమొదటి ప్రధాని మరియు రక్షణ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ చారిత్రాత్మక ఘట్టానికి 82 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నాము” అని తెలిపారు. నేతాజీ కి భారతరత్న పురస్కారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుదురుపాక వివేక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోనగిరి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, చిట్టి మల్ల రఘు, ఆకారపు విశ్వనాథం, సుందర్ రెడ్డి, అరుణ్ కుమార్, వెంకటస్వామి, నరేష్, వెంకన్న, మాస్టర్ ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- జన్నారం ఎస్ ఐ గొల్లపల్లి అనూష

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే- సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ 1959లో భారత్ చైనా సరిహద్దులో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించుకుంటామని తెలిపారు. అమరులైన పోలీసుల సేవల్ని కొనియాడారు. విధి



నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణత్యాగం చేయడానికి కూడా పోలీసులు వెనుకాడరని కొనియాడారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, మతతత్వ ధోరణిలో సంఘ విద్రోహక శక్తులు హింసలకు పాల్పడుతున్నాయని.. ఇలాంటి శక్తుల్ని ఎదుర్కొంటూ ఎందరో పోలీసు సోదరులు సోదరి మణులు వీరమరణం పొందారన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని చెప్పారు. పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని, ప్రేరణ పొందుతున్నామన్నారు. పోలీసు అంటేనే పట్టుదల, ఓర్పు, సహనమని శాంతి భద్రతలు కాపాడేందుకు వారు చేసే కృషి మరువలేనిదన్నారు. , జన్నారం పోలీస్ , సిబ్బంది కూడా పోలీస్ అమర వీరుల కు సంతాపం వ్యక్తం చేశారు.

# నవంబర్ 18 వ తేదీ బ్రాహ్మణ కార్తీక వన సమారాధన బ్రాహ్మణ పురోహిత సంఘుఎన్నిక లు.

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

మంగళవారం భద్రాద్రి స్నాన ఘట్టాల వద్ద సంఘ అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ అధ్యక్షతన జరిగిన బ్రాహ్మణ పురోహిత సంఘ సమావేశంలో నవంబర్ 18 వ తేదీన రాయి గూడెం కేదారేశ్వర ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ పురోహిత సంఘం కార్యదర్శి ఆర్. వి. శ్రీనివాస్ శర్మ తెలిపారు. అలాగే ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు నవంబర్ 17వ తేదీన కార్తీక సోమవారం గోదావరి హారతి నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్తీక వన సమారాధన సందర్భంగా బ్రాహ్మణ పురోహిత సంఘం ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రతాపురం. నరసింహ చార్యులు, భాస్కరుని సత్యప్రసాద్ శర్మ, కంజర్ల విజయకుమార్, ఆర్. వీరభద్ర శర్మ, మరి0 గంటి. రాంబాబు, కాకరాల. శ్రీనివాస్ శర్మ,కొవ్వూరు కేదార్ నాథ్, ఎం.వేణుగోపాలా చార్యులు, బి .రామాచార్యులు, కాదంబరి. కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి నెల అమావాస్య రోజున ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.21) జనసముద్రం న్యూస్**



ఘట్కేసర్ మున్సిపల్ పరిధి వాసవి టవర్స్ ఆవరణంలో అన్నప్రసాద వితరణ ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి వ్యక్తి ఆకలి తీర్చాలని మా ఆర్యవైశ్య సంఘం నిర్ణయించుకుంది.దీనికి అనుగుణంగా ప్రతి నెల అమావాస్య రోజున 500 నుండి 1000 మందికి భోజనం వసతి కల్పిస్తున్నామని,ఈ కార్యక్రమంలో సహకరిస్తున్న తమ వైశ్య సంఘ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.తాము కూడా సేవా కార్యక్రమంలో ముందు ఉండేలా ఘట్కేసర్ మున్సిపల్ లో రాబోవు రోజులలో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ముమ్మరం చేస్తామని సభ్యులు తెలిపారు.

# అమరవీరుల స్థూపానికి నివాళు లర్పిస్తున్న హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య





**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 22**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుజూర్నగర్లో శాంతి స్థూపం దగ్గర అమరవీరుల త్యాగాలకు మరువలేనివి పట్టణం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పూలు చల్లి కొవ్వొత్తులతో పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు

# బిఆర్ఎస్ ను వీడి,కాంగ్రెస్ లో చేరిన కలిరాం నాయక్...

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**



మండల కేంద్రంలోని కవ్వాల్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ భర్త రాథోడ్ కలిరాం నాయక్ బిఆర్ఎస్ పార్టీని వీడి,కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ సమక్షంలో చేరారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేశారు.కలిరాం నాయక్ కు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీకి అన్ని విధాలుగా కష్టపడి పని చేయడానికి కృషి చేస్తానని కలిరాం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.21) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ గురుకుల్ పూర్వ వైభవంలో భాగంగా ఉత్తరాల ఉద్యమం ప్రారంభించిన ఘట్కేసర్ అభివృద్ధి ప్రదాత మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్తరాల ఉద్యమంలో భాగంగా ప్రతి రోజు ఉత్తరలాను పోస్ట్ కార్డు ద్వారా గురుకుల్ చరిత్రను వివరిస్తూ గురుకులు ఆస్తులను కాపాడాలి,అలాగే గురుకుల్ పాఠశాల,కళాశాలను అభివృద్ధి చేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యేలకు అక్టోబర్ 21 నాడు 173 వ రోజున ఉత్తరాలను పోస్ట్ ద్వారా పంపించడం జరిగింది.

# నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ విజ్ఞప్తి

- తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి...
- అత్యవసరమైతే తప్ప ఎవ్వరు బయటకి రావద్దు....



తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల నియోజకవర్గం ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విజ్ఞప్తి చేశారు.అత్యవసర సమయంలో తప్ప ప్రజలు ఎవ్వరు కూడా బయటకు రావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పాడి రైతులు,అన్నదాతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రజలందరు దృఢమైన భవనాలలో ఉండాలని, పెచ్చులూడిన స్లాబ్ లు,ఇతర గుడిసెలు,లోతట్టు ప్రాంతాలలో ఉండవద్దని కోరారు.ప్రజలు సురక్షిత ప్రాంతాలలో మాత్రమే ఉండాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు,నాయకులకు సమాచారం అందించాలన్నారు. ఇబ్బందికర పరిస్థితుల్లో నాయకులు,కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు.అన్నీ మండలాలకు చెందిన రెవిన్యూ, విద్యుత్,పోలీస్,అగ్నిమాపక శాఖల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితులను అంచనాలు వేస్తూ ప్రజల స్థితిగతులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# జన్నారం మండలంలోని గిరిజన గ్రామాలలో జిల్లా ఆదివాసి సంఘాలు సిపిఎం నాయకుల సమావేశం

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

జన్నారం మండలం, లోతొర్రే గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం గ్రామ శాఖ సమావేశం నిర్వహించనైనది. ముఖ్య అతిథులుగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్కే అబ్దుల్లా మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కనికరపు అశోక్ లు హాజరైనారు. కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం గ్రామ కమిటీ సమావేశం ఆత్రం ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించడమైనది. లోతుర్రే గ్రామంలో ఆ ఆదివాసులు పడుతున్న కష్టాలన్నీ అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా రోడ్డు మార్గమధ్యలో ఒక వాగు ఉండడం వల్ల, దానికి బ్రిడ్జి నిర్మాణం లేనందున అన్ని విధాల ఇబ్బందికర పరిస్థితి ఉన్నదని తెలిపారు. గత వారంలోనే పేంద్రం మహేశ్వరి అనే గర్భిణీ స్త్రీ ప్రసవ వేదన వచ్చినప్పుడు హాస్పిటల్ కి తీసుకొని పోలేని పరిస్థితి. భారీ వర్షాలకు వాగు నిండుగా రావడంతో ఆ గర్భిణీ స్త్రీని వాగు దాటించే వరకే, చాలా ఆలస్యం అయినది. అతి కష్టంపై ప్రభుత్వ వైద్యశాల జన్నారంకు



తీసుకొని వెళ్లి డాక్టర్ గారికి చూపించగా, వారు జగిత్యాల హాస్పిటల్కు రెఫర్ చేస్తూ అంబులెన్స్ ఇచ్చి పంపినారని తెలిపినారు. మార్గమధ్యలోనే ఆ స్త్రీ చనిపోయిన శిశువును ప్రసవించినదని, అంబులెన్స్ సిబ్బంది తెలిపినట్లు చెప్పారు. ఆ శిశువు చనిపోవడానికి ముఖ్య కారణం సరియైన రోడ్ బ్రిడ్జి నిర్మాణం లేకపోవడమే కారణమని ఆవేదన వెలిబుచ్చారు. కామ్రేడ్ ఎస్కే అబ్దుల్లా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు, మరియు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కార్యదర్శి కనికరపు అశోక్ లు మాట్లాడుతూ, గ్రామం లోనీ గూడా నికి రోడ్డు మరియు వాగుపై బ్రిడ్జి వెంటనే నిర్మాణం చేపట్టాలని అలాగే పొనకల్ అక్క పెల్లి గూడెం నుండి లోతొర్రే వరకు రోడ్డు



నిర్మాణ పనులు చేపట్టి కొత్తూరు పల్లె పెద్ద కెనాల్ వరకు రోడ్డు నిర్మాణం చేసినారు. కానీ పెద్ద కెనాల్ నుండి లోతుర్రే వరకు 4 కి. మీ. దూరం రోడ్డు పనులు నిలిపివేయబడ్డాయి. మిగిలిపోయిన పనులను వెంటనే పునరుద్ధరించి, బ్రిడ్జి నిర్మాణం చేసి, ఆ గూడేపు ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి గూసాడి బృందానికి, వారి ఆదివాసి సంస్కృతిని కాపాడుకొనుటకు రూ. 50 వేలు, ఇవ్వాలని, అలాగే ప్రతి గూడెం కు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కొరకు భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ పటేల్ కురుసెంగ గంగారాం, గెడం భారత్, పెందూరు నాగోరావు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బహుదా ప్రాజెక్ట్ పరివాహక ప్రజలు అప్రమత్తంగా వుండండి-నిమ్మనపల్లి తహసీల్దార్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నిమ్మనపల్లి, అక్టోబర్ 21:-**




నిమ్మనపల్లి మండలంలో ఉన్న బహుదా ప్రాజెక్టు, బహుదా నది పరివాహక ప్రాంతాల వద్దకు ప్రజలు ఎవరు వెళ్ళవద్దు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా బహుదా ప్రాజెక్టుకు వరద నీరు పెరుగుతుండడంతో, ప్రాజెక్టు కూడా పూర్తిస్థాయిలో నిండుతున్నాది. రానున్న మూడు రోజుల్లో కూడా భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు కూడా చేయడం జరిగింది. ఇప్పటికే మండలంలో అహోబిలనాయుని చెరువు పూర్తిస్థాయిలో నిండి మొరవపోతున్నాది. బహుదా నది కూడా పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరువలో ఉంది. కావున దయచేసి ప్రజలు, సందర్శకులు, విద్యార్థులు ఎవరూ కూడా ప్రాజెక్టు సందర్శించడానికి, ఈత కోసం, చేపల వేట కోసం వెళ్ల వద్దు, అలా వెళ్లడానికి అనుమతించబడదు. తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి ప్రమాదాల నుంచి కాపాడుకోవడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బహుదా నది పరివాహక ప్రాంతాలలోకి కూడా ప్రజలు, చేపల వేటకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలి. ఉపాధ్యాయులకు కూడా పాఠశాల సమయంలో విద్యార్థుల పై తగు జాగ్రత్తలు తీసుకొని సమీపంలోని చెరువులు, కుంటలు, బహుదా నది లోకి వెళ్లకుండా చూసుకోవాలి. వీఆర్వోలు, పోలీస్ అధికారులు నిండుతున్న చెరువులు, బహుదా ప్రాజెక్టు, బహుదా నది పరివాహక ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఇప్పటికే పోలీస్ శాఖ బహుదా ప్రాజెక్టు, నది, అహోబిలనాయిని చెరువు వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది. నీటి ప్రమాదాలను అరికట్టడానికి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నిమ్మనపల్లి తహసీల్దార్ చుట్టపక్కల గ్రామ ప్రజలను హెచ్చరించారు.

# తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అఫ్లేటెడ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ (బాలుర గురుకులం)

- **ఫ్రీడం స్కూల్, నందు షీ టీం భరోసా, ఏ హెచ్ టి యు అవగాహన కార్యక్రమం"**
- **యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి - షీ టీం ఎస్సై సునంద**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 21**

మహబూబాబాద్ జిల్లా: జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అఫ్లేటెడ్ జూనియర్ అండ్ (గురుకులం) ఫ్రీడం స్కూల్ నందు షీ టీం, భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏ హెచ్ టి యు) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద విద్యార్థినిలతో మాట్లాడుతూ:**



చదువు మీద దృష్టి పెట్టాలి, మనసులో చెడు ఆలోచనలను రానివ్వకుండా చదువులపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి. విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు, అలాగే మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

**ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు:**

అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930 సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మీయొక్క చదువులపై దృష్టి పెట్టి మీ యొక్క భవిష్యత్తును సక్రమమైన మార్గంలో నడిపించుకోవాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరమని, ఈ మైన డ్రైవింగ్ వలన కలిగే దుష్పరిమానాలను వివరించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా %డ% బాలల రక్షణ చట్టాలు గురించి కూడా వివరించారుఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ అఫ్గ్లేటెడ్ జూనియర్ కాలేజ్ అండ్ గురుకులం ఫ్రీడమ్ స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ సార్ మరియు అధ్యాపక సిబ్బంది మరియు 400 మంది విద్యార్థులు, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ , అరుణ పార్వతి, రమేష్, భరోసా సిబ్బంది మౌనిక, రేణుక, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# లోయలపాలెం గ్రామంలో పాఠశాల లేక చదువుకున్న దూరమౌతున్న ఆదివాసీ బిడ్డలు

- **గెమ్మెలి రంగారావు,కిల్లో సుబ్బారావుల ఆవేదన.**

**కొయ్యూరుజన సముద్రం న్యూస్.అక్టోబర్, తేది 21**




అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం,భూదరాళ్ల పంచాయతీ పరిధిలోగల లోయలపాలెం గ్రామంలో పాఠశాల లేక బడి ఈడు పిల్లలందరూ విద్యకు దూరమైపోతున్నారని గెమ్మెలి రంగారావు, కిల్లో సుబ్బారావులు ఆవేదన వ్యక్తం చేసారు.లోయలపాలెం గ్రామం ఏర్పాడి నేటికీ 80 సంవత్సరాలు అయినా నేటికీ పాఠశాల లేని ఊరిగా మిగిలిపోయిందని,గతంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ కోసం షెడ్డు నిర్మాణం కావడం,ఆ షెడ్డు కాలీగా ఉండటం వల్ల ఈరోజు ఆ షెడ్డులో అంగన్వాడీ కేంద్రం నడిపిస్తున్నారని, అంగన్వాడీ టీచర్ కొయ్యూరు గ్రామానికి చెందిన ఆమె కాగా, ఎప్పుడూ వస్తున్నారో,ఎప్పుడూ పిల్లలకు గాని, గర్భిణి స్త్రీలకు గాని ఏమిస్తున్నారో, లేదో తెలియదని అన్నారు.కావున స్థానిక గ్రామం ఉన్న నిరుద్యోగులకు ఈ యొక్క పోస్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లోయలపాలెం గ్రామానికి చెందిన పిల్లలు ప్రాథమిక పాఠశాలకు వెళ్లాలంటే సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న బాలరేవులు గ్రామంలో ఉన్న పాఠశాలకు వెళ్లాలని,ప్రతి రోజూ ఉదయం సాయంత్రం నడిచివెళ్లాలంటే రోజుకు 6 కిలోమీటర్ల దూరం వలన పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అయిన మా పిల్లల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని,లోయలపాలెం గ్రామంలో స్కూల్ బిల్డింగ్ మంజూరు చేయాలని కోరారు.

# మాలె పాటికి బాబు ఘన నివాళి



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపీ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలెపాటి సుబ్బానాయుడు భౌతిక కాయానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చంచల బాబు యాదవ్ సోమవారం నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఆయన లేని లోటు పార్టీకి ఎంతగానో ఉందని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పార్టీ అండదండలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన తెలిపారు.

# నేటి నుంచి. శైవ క్షేత్రానికి పండగ శోభ.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

కార్తీక మాసం అంటేనే పూజలు, వ్రతాలకు ప్రత్యేకం. కార్తీక దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తే పుణ్యఫలం దక్కుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ మాసంలో తులసి పూజను దైవ స్వరూపంగా భావిస్తారు. ఆదిదేవుడు పరమశివుడికి ప్రీతికరమైన కార్తీకమాసం నవంబర్ 21వరకు కొనసాగనున్నది. కార్తీక మాసోత్సవాల కు జిల్లాలోని శివాలయాలు, వైష్ణవాలయాలు ముస్తాబయ్యాయి. నెలరోజులపాటు భక్తులు నిష్టతో ప్రాతఃకాల అభిషేకాలు, దీపారాధనలు చేస్తే అత్యంత ఫలప్రదం. నెలరోజుల పాటు శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు కొనసాగనున్నాయి. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా



విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి. రాత్రి ఆకాశదీపము ఆలయాధికారులు ఏఈఓ రమణ రాజు, నటరాజు రావు ఎంతో ఘనంగా నిర్వహించారు.

**కార్తీకమాస సందర్భంగా జరుగు ఉత్సవాలు.**

27 -10- 2025 సోమవారం సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం. 3-11-2025 సోమవారం సాయంత్రం గంటలకు



గ్రామోత్సవం . 5-11-2025 బుధవారం కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం తదుపరి గ్రామోత్సవం. 10-11-2025 సోమవారం రాత్రి 7 గంటలకు ప్రభోత్సవం తదుపరి గ్రామోత్సవం. 17-11- 2025 సోమవారం సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం. 18-11-2025 మంగళవారం ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం. లక్ష బిల్వార్చన ప్రారంభం సాయంత్రం 6 గంటలకు జ్యోతిర్లింగార్చన జరగనున్నాయి. అని ఆలయ అధికారులు తెలిపారు.

# జనసేన ఆధ్వర్యంలో స్వీట్ బాక్స్ ల పంపిణీ



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గం పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేకించి జర్నలిస్టులను గౌరవిస్తూ వారికి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లూరు రవీంద్ర చేతుల మీదుగా ఉదయగిరి సీతారామపురం మండలంలోని సుమారు 35 మంది విలేకరి మిత్రులకు స్వీట్ బాక్స్ లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంధం వెంకటయ్య ఏనుగుల శ్రీకాంత్ పెట్లు కిరణ్ కుమార్ కల్లూరి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన ఫౌండేషన్ నుంచి పలువురికి ఆర్థిక సాయం..




మన ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మన ఫౌండేషన్ తరపున దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పలువురికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతకుముందు ఉదయగిరిలో జరుగుతున్న రెండు పేదింటి వివాహాలకు తన వంతు పెళ్లి కానుకగా మన ఫౌండేషన్ తరపున తన ప్రతినిధుల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కార్మికులకు దీపావళి కానుకగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మన ఫౌండేషన్ ప్రతినిధులు మన్నేటి వెంకటరెడ్డి చిన్ననాటి మిత్రులు వారికి అందజేశారు . మన్నేటి వెంకటరెడ్డి స్వయంగా ఫోన్ ద్వారా ఆయా కుటుంబాలను పలకరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన ఫౌండేషన్ ప్రతినిధులు మన్నేటి వెంకటరెడ్డి చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

# తోటపల్లి గూడూరు మండలంలో పర్యటించనున్న సోమిరెడ్డి

తోటపల్లి గూడూరు మండలంలో బుధవారం సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించనున్నారు ముందుగా బుధవారం ఉదయం 9 గంటలకు తోటపల్లి గూడూరు మండలంలోని పేదూరు గ్రామంలో పిఏ సిఎస్ రైతులు అందరికీ యూరియా కార్డులు పంపిణీ



చేయనున్నారు అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు అలాగే సాయంత్రంనాలుగు గంటలకు మండలంలోని మల్లికార్జునపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది

# కార్తీక మాసం వచ్చిందంటే శివాలయం శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం లో కొత్త శోభ

- భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వసతులు ఆలయ ఈ ఓ హారీ చంద్ర శేఖర్ రావు
- రెండవ ఉత్తర కాశీ గా సుజాతనగర్ శివాలయం





**జనసముద్రం న్యూస్ అక్టోబర్:21**

భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ మండల కేంద్రంలో ని శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం శివాలయం 400 సంవత్సరాల పైబడి ఉన్నటువంటి పురాతనమైన దేవాలయం శివాలయం ఆలయం ముందు రావి చెట్టు ఆలయ ప్రాంగణంలో ఉసిరి మారేడు దేవత వృక్షములతో ఆలయం ఉండి ఆలయం ముందు ఆగ్నేయ భాగంలో స్మశాన వాటిక అలాగే ఎద్దుల వాగు ప్రవాహం ఉత్తర దిశగా నీరు పారడంతోరెండవ ఉత్తర కాశిగా పేరు ప్రాచుర్యంలో ఉంది అంతటి మహోన్నతమైన ఆలయంలో కార్తీక మాసం వచ్చిందంటే ఒక ప్రత్యేక కొత్త శోభను సంతరించుకుంటుంది కార్తీక మాసంలో ప్రత్యేక పూజలతో ఆలయంలో ప్రతిరోజు తెల్లవారుజాము నుండే పూజ కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం అంతా భక్తుల తో కిటకిటలాడుతూ భక్తుల రద్దీతో ప్రతి సంవత్సరం కొత్త శోభను కార్తీక మాసం తీసుకొస్తుంది ఆలయానికి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు అలాగే సుదూర ప్రాంతాల నుండి కూడా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం కొరకు వస్తారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చొప్పకట్ల జనార్ధన్ శర్మ మాట్లాడుతూ ఈ కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు అని సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు గంగానది వంటి ఇతర నదేదీ లేదు ధార్మిక యోచనలు కలిగిన ప్రజలు ఏకభుక్తము లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు రాత్రులలో దేవాలయం ముందు ఆలయ ప్రాంగణం అంతా దీపాలు వెలిగిస్తారు స్వయంగా దీపదానాలు చేసుకునేవారు అలాగే చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన గాలి మొదలైన వాటి వలన దీపాలు కొండెక్కకుండా చేసిన దీపదాన ఫలితాన్ని పొందే అవకాశం కార్తీక మాసంలో ఉంటుంది ఉభయ పక్షములందు అనేక వ్రతములు చేసుకునేవారు అలాగే ఈ మాసంలో అయ్యప్ప స్వాములు లు ఆంజనేయ స్వాములు భవానీలు శివ స్వాములు ఈ నెలలో దీక్షలు తీసుకొని కఠోర దీక్ష నియమాలు పాటిస్తూ ఉంటారు కార్తీక మాసమునకు సమానమైన మాసము విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు వేదములకు సమానమైన శాస్త్రములు గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనం కార్తీక మాసము అత్యంత పవిత్రమైంది మహిమాన్వితమైంది శివ కేశవులకి ప్రీతికరమైన కార్తీక మాసంలో ఆలయంలో రుద్రాభిషేకాలు బిల్వార్చనలు రుద్ర పూజలు విశేషంగా జరుపుతారు విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభీష్టాలను తీరుస్తాడు అంటారు అందుకే ఆ స్వామికి అభిషేక ప్రియఃశివఃశివునికిఅలంకారాలతోరాజోపచారముల తో నైవేద్యములతో మనస్సులో భక్తినుంచుకుని శివుడ్ని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు అన్నారు శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగ చేస్తుంది అని ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు తొలగి ఈతిబాధలు తొలగిపోతాయని శివునిని శ్రీవృక్ష పత్రములతో (బిల్వదళములు) పూజించిన స్వర్గమున లక్ష సంవత్సరములు జీవించును ప్రదోషకాలంలో పరమేశ్వరుడు ఏకకాలంలో

రెండురూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయం

ఈ ప్రదోషకాలంగా చెప్పబడింది ప్రదోషకాలంలో శివారాధన శివదర్శనంచేసుకుంటే శివుని అనుగ్రహానికి పాత్రులగుదురు శివాలయములో ప్రార్ధన లింగార్చన బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి అన్నారు అష్టోత్తర లింగార్చన మహాలింగార్చనసహస్ర లింగార్చన ఉత్తమోత్తమమైన అర్చన ఈ మాసంలో ఉంటాయని ఈ అర్చనలు చేస్తేసంవత్సర మొత్తం చేసిన ఫలాన్నిస్తాయి అన్నారు తులసి దళాలతో శ్రీ మహావిష్ణుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం అని శాస్త్ర వచనం ఈ మాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు కార్తీక దామోదర ప్రీత్యర్థం అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి తులసి హరిపూజ పుణ్యప్రదం సత్యనారాయణ వ్రతం విష్ణు సహస్రనామ పారాయణ రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం శివానుగ్రహానికి విష్ణువు అనుగ్రహానికి ఈ మాసం ఉత్కృష్టమైంది కార్తిక మానంలో ఏమంత్ర దీక్ష తీసుకున్నా మంచి ఫలితాలను ఇస్తుందని శాస్త్ర వచనం కార్తిక పురాణం రోజుకో అధ్యాయం చొప్పున పారాయణ చేయడం వల్ల శుభకరం జరుగుతుంది అని ఈ మాసం మొదటినుండి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం కార్తీక నదీ స్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడి ఉంది అన్నారు నదీ జలాలు కొండలలోను కోనలలోను గుట్టలను చెట్టు పుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది ఈ మాసంలో గృహిణులు యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరాను గ్రహంతో సౌభాగ్యాన్ని సకల శుభాలను పొందుతారు భక్త మహాశయులు ప్రజలు స్నాన విధిని పాటించలేని వారు పుణ్య తిథులలోనైనా స్నానం ఆచరించాలి కార్తీక మాసం మొదలునుండే ఆకాశదీపం ప్రారంభమవుతుంది ఉభయ సంధ్యలలో గృహమందు పూజామందిరంలోను తులసి సన్నిధిలోను ఆలయమలలో దీపారాధన ఇహ పర సౌఖ్యాలను కలగచేస్తుంది ఈ మాసం దీపారాధనకి ప్రశస్త్యం నువ్వుల దానం అలాగే అన్నదానం ఇలా చేస్తూ కార్తీక మాసంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు ఆలయం ముందు ప్రవహిస్తున్నటువంటి ఎద్దుల వాగు ఎక్కడెక్కడనుండు ప్రవహిస్తూ స్వామివారి ముందు ఉత్తర కాశి గా రెండవ కాశి గా పేరును సంతరించుకొని ఉన్నటువంటి నదిలో భక్తులు స్నానం ఆచరిస్తారు అన్నారు పక్కనే స్వామివారి ఆలయం ముందు ఆగ్నేయ భాగంలో స్మశాన వాటిక ఆలయం ముందు వాగు ప్రవాహం ఇట్లా ఎన్నో మహిమాన్వితంగా కనిపించే దేవాలయం శివాలయం 400 ఏళ్ల పైబడే చరిత్ర కలిగిన ఈ ఆలయం కార్తీక మాసం వచ్చిందంటే అత్యధిక సంఖ్యలో భక్తులతో నిండి ఉంటుంది భక్తులు భక్త జనం ప్రతి సంవత్సరం అత్యధిక సంఖ్యలో పెరుగుతూస్వామివారికిమొక్కులుచెల్లించుకుంటున్నారు కొలిచి మొక్కిన వారికి కొండంత దైవమే కోరిక కోరికలు తీర్చే కొంగు బంగారమై ఆలయం విరాలజిల్లుతూ భక్తుల కోరికలు తీరుస్తున్న ఆ పరమశివుడు భక్తుల మదిలో కనిపించే దైవం ఆయన మంత్రం ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో ఆలయ ప్రాంగణం కొత్త శోభ తో ప్రతి సంవత్సరం భక్తులతో కలకలలాడుతుంది అన్నారు ఆలయ ఈవో హరిచంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి లోటుపాట్లు కాకుండా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు

# వెన్నంపల్లిలో ఇంటి పన్ను వసూళ్లలో అవకతవకలు

- వసూలు ఆఫ్లైన్లో - రూ" 15,998 ఆన్లైన్లో రూ" 5,437 రికార్డ్
- వృత్యాసం 10,561 రూ" లెక్క చెప్పాలని ప్రశ్నించిన కరబుజ రవికుమార్
- సాక్షాలు ఉన్నా కూడా విచారణను పక్షపాతంగా నివేదించిన డిఎల్ పిఓ వి.వేణుగోపాల్
- విచారణకు హాజరుకాని పంచాయతీ కార్యదర్శి ఎ.భాస్కర్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ : అక్టోబర్ 21**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన కరబుజ రవికుమార్ తనకు వెన్నంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి నెం. 3-54 3 గల ఇల్లు కలదని ఆ ఇంటికి తాను ప్రతి సంవత్సరం ఇంటి పన్ను కడుతున్నాడని కానీ పంచాయతీ కార్యదర్శి 2021, 2022 , 2023 కు గాను 11,358 రూపాయలు , అలాగే 2023, 2024 కు గాను 4,640 ఇంటి పన్ను తీసుకున్నాడని తనకు ఎందుకు ఎక్కువ ఇంటి పన్ను వస్తుందని ఆన్లైన్ రికార్డులో చూసుకోగా 2021 2022 కు గాను 1531 రూ" , 2022 2023 గాను 1906 రూ" , 2023 2024 కు గాను 2000 రూపాయలు వచ్చాయని ఇందులో ఉన్న వ్యత్యాసాల గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.భాస్కర్ రెడ్డి ని సంప్రదించగా మీ ఇంటి పన్నును ఆఫ్లైన్ ద్వారా తీసుకున్నామని తెలుపడంతో తనకు నష్టం జరిగిందని భావించిన రవికుమార్ తేదీ : 21 ఏప్రిల్ 2024 రోజున కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు దరఖాస్తు చేశారు. ఫిర్యాదు పై ఎలాంటి స్పందన రాకపోవడంతో మళ్లీ 6 ఆగస్టు 2025 సోమవారం రోజున ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించగా జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం పెద్దపల్లి ద్వారా విచారణ అధికారిగా డిఎల్పిఓ వి.వేణుగోపాల్ తేదీ 9 సెప్టెంబర్ 2025 విచారణ జరపగా అప్పటికే బదిలీపై వెళ్లిపోయిన వెన్నంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.భాస్కర్ రెడ్డి ప్రస్తుతం ఇంచార్జ్ మండల పంచాయతీ అధికారి ముత్తారం మండలంలో డిప్యూటేషన్ పై పని చేస్తున్నారు. ఫిర్యాదు పై జరిగిన విచారణకు హాజరు కాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విచారణలో ఏ భాస్కర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి గతంలో పనిచేసిన వెన్నంపల్లి గ్రామంలో 2020 నుండి 2024 వరకు ఆన్లైన్ ఆఫ్లైన్లో ఉన్న వ్యత్యాసం ఎడిట్ ఆప్షన్ తీసుకుని సరి చేయవలసి ఉన్నది కానీ చేయలేదని కాబట్టి వ్యత్యాసం కనబడుచున్నదని విచారణ నివేదికను తగు చర్యలు నిమిత్తమై జిల్లా శాఖ ఉన్నతాధికారులకు , నివేదించారు. కానీ కరబుజ రవికుమార్ మాట్లాడుతూ తన ఇంటి పన్నులోనే వ్యత్యాసం మాత్రమే కాదని మొత్తం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నులు వసూళ్లలో ఆన్లైన్ , ఆఫ్లైన్ లో అవకతవకలు జరిగాయని ఇంటి పన్నుల వసూళ్లలో ఆన్లైన్ ఆఫ్లైన్లో తేడాలు ఉన్నాయని మండలం మొత్తం 24 గ్రామాలలో ఇంటి పన్నులపై సమగ్ర విచారణ జరపాలని శాఖకు అనుకూలంగా విచారణ నివేదికను నివేదించుకున్న పెద్దపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి వి.వేణుగోపాల్ పై , వెన్నంపల్లిలో గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఎ.భాస్కర్ రెడ్డి పై తగు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఒక ప్రకటనలో తెలిపారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# గన్నవరంలో వృద్ధ దంపతులకు 'వై.ఎన్.ఆర్. ఛారిటీస్' చేయూత: బడ్డీ కొట్టు విరాళం






**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం న్యూస్)అక్టోబర్21:**

గన్నవరం నియోజకవర్గం, ఎనికేపాడు: గన్నవరం నియోజకవర్గంలోని ఎనికేపాడు గ్రామం, కే.వి.ఆర్. కాలనీ మెయిన్ రోడ్డు నందు నివాసం ఉంటున్న వృద్ధ దంపతులు ఎత్తెర ఎంకయ్య, రేణుకమ్మలకు జీవనోపాధి కల్పించేందుకు 'వై.ఎన్.ఆర్. ఛారిటీస్' ఛైర్మన్ యలమంచిలి జయప్రకాష్ ఉదారత చాటుకున్నారు.

జీవనోపాధి నిమిత్తం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా రేణుకమ్మ, ఎంకయ్య దంపతులు యలమంచిలి జయను అభ్యర్థించారు.వారి విన్నపానికి తక్షణమే స్పందించిన జయ, వారికి బడ్డీ కొట్టును విరాళంగా అందించారు. సోమవారం నాడు ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా వై.ఎన్.ఆర్. ఛారిటీస్ ఛైర్మన్ యలమంచిలి జయ తరపున బడ్డీ కొట్టును దంపతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాదు బోసుబాబు, బొప్పన శ్రీనివాసరావు, రాంమోహనరావు, సాయిబాబు, చంద్రం, పిన్నిబోయిన వెంకట్రావు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వై.ఎన్.ఆర్.ఛారిటీస్ అభిమానులు ఈ సేవా కార్యక్రమానికి సహకరించారు. పేద వృద్ధ దంపతులకు జీవనోపాధి నిమిత్తం బడ్డీ కొట్టు డొనేట్ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పుట్టినరోజు వేడుకలు రామవరప్పాడు లో వైఎస్ఆర్సిపి నాయకుల సందడి



**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం న్యూస్):అక్టోబర్ 21**

గన్నవరం మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు వల్లభనేని వంశీ మోహన్ జన్మదిన వేడుకలను రామవరప్పాడు లో వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

రామవరప్పాడు లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి, తమ ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈవేడుకలో సమ్మెట సాంబశివరావు,సమ్మెట లక్ష్మి,కూనపరెడ్డి సీతయ్య మెండే సుధాకర్,నూకల పుల్లయ్య, ఉప్పు నాగరాజు,రాచమల్ల నాగభూషణం,కర్నే గోవిందు,శనాపతి నారాయణ, బిరుదుగడ్డ దానియేలు,గాడిలీ రాజేష్, ఈదర నాగేశ్వరరావు,కొల్లు రమేష్, శిఖ ఆజాద్, కూనపరెడ్డి శివ,నాని,సత్తిబాబు, సంజీవ్ తో పాటు పలువురువైఎస్ఆర్సిపినాయకులు,కార్యకర్తలుఉత్సాహం గా పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పై తమకున్న అభిమానాన్ని,విశ్వాసాన్ని చాటుతూ,వారు ఆయనకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకలు రామవరప్పాడు వైఎస్ఆర్సిపి శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి.

# గాడిపెల్లి దేవకమ్మ జ్ఞాపకార్ధంగా మొక్కలు ఇచ్చిన! హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ..




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు కు చెందిన గాడిపెల్లి దేవకమ్మ పెదకర్మ సందర్భంగా వారి జ్ఞాపకార్ధంగా ఆమె కుమారులకు గాడిపెల్లి మధు. శ్రీహరి.గిరి.శేఖర్లకు మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న

**ఈ సందర్భంగా మాట్లాడుతూ..**

పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్ని చట్టాలు ఉన్న ప్రకృతి విద్వాంసలను అపలేక పోతున్నామని మన వంతుగా అంతరించి పోతున్న జీవ వైద్యాన్ని రక్షించాలి అంటే శుభ అశుభ కార్యక్రమాలలో మొక్కలు నాటాలని అన్నారు దీనిలో భాగంగానే గాడిపెల్లి దేవకమ్మ పేరుతో మొక్కలు నాటడం జీవితంలో ఒక గొప్ప అనుభూతి అని తెలిపారు. అలాగే రానున్న రోజులల్లో మనకోసం కాకపోయినా రాబోయే తరం కోసం మొక్కలు నాటి.ప్లాస్టిక్ వాడకం తగ్గించి వారికి స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇవ్వడం కోసం కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్.ఈటీవీ నర్సింహారావు.జాగృతి జిల్లా అద్యక్షుడు గంధసిరి వేణు. దశరథ్ రెవిన్యూ డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.



# మధిరకు దక్కనున్న మరో గౌరవం..!

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి విధేయుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డినీ వరించనున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి
- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేరు దాదాపుగా ఖరారు..!
- ప్రజాప్రతినిధుల, నాయకుల కార్యకర్తల అభిప్రాయ స్వీకరణలలో వేమురెడ్డికే సుముఖం..

**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**

మధిర ప్రాంతం ఎంతో రాజకీయ చైతన్యాన్ని కలిగి రాష్ట్రంలోనే విభిన్న పరిస్థితులు కలిగిన ప్రాంతంగా చరిత్ర ఉంది. ఇంతటి చరిత్ర కలిగిన మధిర నియోజకవర్గానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి ద్వారా మరో అరుదైన గౌరవం దక్కబోతుంది. మధిర మండలం మడపల్లి గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి భట్టి విక్రమార్క గారి ముఖ్య అనుచరుడిగా విశ్వసనీయతకు నిబద్ధతకు ఆశించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించబోతోంది విషయం తెలిసిన మధిర నియోజకవర్గ ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. భట్టి విక్రమార్క గారి వెంట గత 20 సంవత్సరాలుగా పార్టీ పిలుపుమేరకు విధేయతతో పనిచేస్తూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకువచ్చేందుకు భట్టి విక్రమార్క గారు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య భూమిక పోషించారు.

కాంగ్రెస్ పార్టీలో నీతి నిజాయితీగా నిబద్ధతగా పనిచేసిన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి రాబోతుందన్న విషయాన్ని తెలుసుకున్న నాయకులు కార్యకర్తలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రాజకీయాలు మరింత మెరుగా తీర్చిదిద్దేందుకు బట్టి విక్రమార్క గారు వారి ముఖ్య అనుచరులైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కట్టబెట్టబోతున్నందుకు ప్రజల్లో హర్షద్వానాలు రేకెత్తుతున్నాయి.

# పంజా శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దర్ ఉత్సవం



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

మల్కాజిగిరి నేరెడ్మేట్ లో పంజా శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నేరెడ్మేట్ ఓల్డ్ విల్లెజి బొడ్డురాయి సమీపంలో ఘనంగా సద్దర్ ఉత్సవాలు జరిగాయి, పంజా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలు గా ఈ సద్దర్ ఉత్సవాని.జరుపుకుంటున్నదుకు చాలా సంతోషంగా వుంది, నా మిత్రుల ప్రోత్సాహం కుడా నాకు ఉత్సాహని కలిగించి ఈ స్థాయికి రావడం ఘర్వంగా వుంది.దీపావళి సందర్బంగా యాదవ సంఘం సద్దర్ ఉత్సవాలు.నిర్వహిస్తున్నామని సంఘం పెద్దలు ఈ నెల 22 న సద్దర్ నేరెడ్మేట్ నుండి వినాయక నగర్, మరియు మల్కాజిగిరి వరకు జరిగే ఉత్సవానికి ఆహ్వానం పాలికరు.ఈ కార్యక్రమం లో పంజా రాంచందర్ యాదవ్, పంజా శ్రీకాంత్ యాదవ్, జక్కుల కిరణ్ ముదిరాజ్, ముడం సంపత్ యాదవ్,,శివ కుమార్ ముదిరాజ్,బుడ్డా కిషోర్ ముదిరాజ్, పంజా మధు యాదవ్, పంజా నరేష్ యాదవ్, పంజా శరణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# అభిరామ్ టవర్స్ లో ఘనంగా దీపావళి సంబరాలు



**జనసముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..**

మధిర సిపిఎస్ రోడ్ లోని అభిరామ్ టవర్స్ లో ఘనంగా దీపావళి సంబరాలు జరుపుకున్నారు. అపార్ట్ మెంట్ లోని వారందరు దీపావళి పండుగ సందర్భంగా పూజలు నిర్వహించి టపాకాయలు కాల్చి దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# రక్తం పంచుదాం... ప్రాణం నిలుపుదాం



**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 21:**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వెంకటాపురం అతిథి గృహం ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. పోలీస్ శాఖ, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, చేయూత సేవా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన
ఈ కార్యక్రమాన్ని సీఆర్పీఎఫ్ 39వ బెటాలియన్ డీఎస్పీ వెంకటకృష్ణ ప్రారంభించారు.
ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటకృష్ణ మాట్లాడుతూ, రక్తదానం మానవతా సేవలో గొప్ప కర్తవ్యం అని, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంచాలని సూచించారు. యువత ఉత్సాహంగా రక్తదానం చేయడాన్ని ఆయన అభినందించారు. అమరవీరుల త్యాగాలకు రక్తదానం నిజమైన నివాళి అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ నరేష్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, సీఆర్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ రాంబాబు, చేయూత సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సదర్ మేళాలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య యాదవ్



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21 సూర్యాపేట జిల్లా**
**హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**

సదర్ మేళ హైదరాబాదులో ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మీటింగ్లో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి పక్కనే కూర్చున్న హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య యాదవ్ కలసి సీఎం రేవంత్ రెడ్డి గారికి అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ ఎక్స్ ఎంపీ అంజని కుమార్ యాదవ్ మరియు ప్రస్తుత ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అలాగే జక్కులనవీన్ జక్కుల శంబయ్య జక్కుల జయరాజ్ జక్కుల జడ అంజి తదితరులు పాల్గొన్నారు

# కోడి పందాల శిబిరంపై పోలీసుల దాడులు



**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, అక్టోబర్ 21:**

వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని తిప్పాపురం గ్రామ సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి నగదు, కోడి పుంజులు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు వెంకటాపురం ఎస్సై తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో తిప్పాపురం గ్రామ సమీపంలో అక్రమంగా కోడి పందాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారం మేరకు వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై తిరుపతి రావు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులు కోడి పందాలు ఆడుతుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ. 4,000/- నగదు, మూడు కోడిపుంజులు, 8 కత్తులు, 26 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా కోడి పందాలు నిర్వహిస్తున్న ఆ నలుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వెంకటాపురం ఎస్సై పేర్కొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 4 వ రోజు అన్నదానం సందర్భంగా వెలగల సత్యనారాయణ రెడ్డి శ్రీమతి గంగారత్నం జ్ఞాపకార్థం స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:20:**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. దీపావళి సందర్భంగా కీర్తిశేషులు వెలగల సత్యనారాయణ రెడ్డి శ్రీమతి గంగారత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు, 1.శ్రీనివాసరెడ్డి శ్రీమతి సుబ్బలక్ష్మి దంపతులు 2.కృష్ణారెడ్డి శ్రీమతి సీతారత్నం దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు స్వాములు కి అన్నదానం జరిపించారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ
అన్నదానంలో సుమారుగా 110 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు...

# పేద కుటుంబాలకు టపాసులు, బట్టలు, అందించిన-స్వామి



**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ అక్టోబర్ 21**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ రాళ్లచెరువు పల్లి గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె మూడు ప్రధాన గ్రామాల మధ్యన వెలసి యున్న అప్పారావు సర్కిల్, కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి పేద కుటుంబాలను గుర్తించి దాదాపు 12 కుటుంబాల వారికి పిల్లలకు బట్టలు మరియు ఆ కుటుంబాలకు టపాసులు సహాయంగా అందించి కడు పేదరిక కుటుంబాల ముఖములో చిరునవ్వును చూసిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి. ఇ. ఏ రాష్ట్ర అధ్యక్షులు/కడు పేదరిక కుటుంబాల ప్రత్యక్ష దైవ స్వరూపం శాశ్వత నిత్య అన్నదాత, జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి పేద కుటుంబాల పిల్లలందరికీ బట్టలు అందించి టపాసులు/పటాకులు పిల్లలందరికీ అందించి నేటి కలియుగ సమాజంలో ప్రతి ఒక్కరూ దానగుణం అలవాటు చేసుకోవాలన్న గొప్ప సంకల్పంతో సహాయం చేయడం అలవాటుగా మార్చుకున్న జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి కడు పేదరిక కుటుంబాలకు దీపావళి పండుగ సందర్భంగా బట్టలు దీపావళి టపాసులు కొంతమంది మిత్రుల సహాయం తో అందించారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 5 వ రోజు అన్నదానం సందర్భంగా ద్వారంపూడి గోపాల్ రెడ్డి శ్రీమతి రమ్య దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:21**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.5వరోజు అన్నదానం సందర్భంగా ద్వారంపూడి గోపాల్ రెడ్డి శ్రీమతి రమ్య దంపతులు వారి కుమారుడు అభినవ్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు స్వాములు కి అన్నదానం జరిపించారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 120 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు.
అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.



# నిరంతర వినతుల పోరాట ఫలితం పదోన్నతుల జీ.వో

**- ఏ.పీ పి.టి.డి ,డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం స్వామి**
**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరి. మహేశ్వరరావు**



**రైల్వే కోడూరు జనసముద్రం, న్యూస్ ,అక్టోబర్ 21**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పి. టి . డి/ఆర్.టి.సి, సర్వోన్నత ఉన్నత అధికారి వైస్ చైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్. ద్వారక తిరుమల రావు వారిని కలిసి పదోన్నతుల పర్వం నిరంతర వినతుల పోరాట ఫలితం విడుదలైన పదోన్నతుల జీ.వో ఫలితం
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరి. మహేశ్వరరావు
అలుపెరగని పోరాటం వినతుల పర్వం, నిత్యం ప్రభుత్వానికి పదోన్నతుల ఒత్తిడి ద్వారా సాధించి పదోన్నతుల కొరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి.రాంప్రసాద్రెడ్డి సహకారం పూర్తిస్థాయిలో అనుకూలించడం నిత్య వినతుల పోరాట ఫలితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
నారా చంద్రబాబు నాయుడు, వారు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ట్రాన్స్పోర్ట్డిపార్ట్మెంట్రాష్ట్రకమిషనర్/ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ అండ్ వైస్ చైర్మన్/సి.హెచ్ ద్వారక తిరుమలరావు, వారు పూర్తి సహకారం పదోన్నతుల జీ.వో ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబు వారు విడుదల చేసిన పదోన్నతుల జీ.వో ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 2000 మంది ఉద్యోగులు పదోన్నతులుఅవకాశం కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి.ఇ.ఏ,రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరి. మహేశ్వరరావు మరియు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ,డి. ఇ. అసోసియేషన్ తరపున రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుదు వారికి,ఏ.పీ.ఎస్.ఆర్టీసీ ఎం.డీ , సి.హెచ్. ద్వారకా తిరుమలరావు వారికి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి, ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు వారికి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు అలాగే పదోన్నతులు పొందుతున్న 2000 మంది ఆర్టీసీ ప్రభుత్వ ఉద్యోగులకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 8,88,888 మంది డి ఈ ఏ అసోసియేషన్ కుటుంబం ఓటర్లకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, డి. ఇ. ఏ రాష్ట్ర అధ్యక్షుడు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరి. మహేశ్వరరావు మరియు డి ఇ ఏ అసోసియేషన్ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఒంటిమిట్టలో ఘనంగా చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి విజయభేరి-చమర్తి జగన్మోహన్ రాజు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21:**

ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుకల సోమవారం తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు 54 వ జన్మదిన వేడుకలు టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ పూల వర్షం కురిపిస్తూ చామర్తి జగన్ మోహన్ రాజు కు స్వాగతం పలికారు. గజమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. భారీ కేక్ జగన్మోహన్ రాజు కట్ చేసి టిడిపి శ్రేణులకు పంచుకున్నారు.
ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో పేదరికం లేని సమాజం నిర్మించాలని కృషి చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పేదల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపుతున్నారన్నారు. జీఎస్టీ ద్వారా ధరలు తగ్గించి పేద మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగు నింపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రంగాలకు పెద్దపీట వేస్తున్నాయన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల





ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి విజయకేతనం ఎగురవేస్తామన్నారు రాజంపేటనియోజకవర్గంలోతన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలోఘనంగాజన్మదినవేడుకలు నిర్వహించారు చమర్తి జగన్మోహన్ రాజు జన్మదిన పురస్కరించుకొని కడప లో అమ్మఒడి అనాధ పిల్లలకు టిఫిన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి టిడిపి మండల కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ,మండల క్లస్టర్ కన్వీనర్ తుమ్మలకుంట ఈశ్వరయ్య, మాజీ మండల కార్యదర్శి బొబ్బిలి రాయుడు, కో కన్వీనర్ కట్టా సుబ్బరాయుడు, ఎంపీటీసీ సుంకేసుల భాష, డాక్టర్ జిలాని భాష, బొద్దే రమణ, బొద్దే లక్ష్మీనారాయణ,ఎం.వి రమణ, నామాల వెంకటయ్య, పసుపులేటి రమణ, రాజారెడ్డి, మల్లేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు శాశ్వత నిర్మాణం కోసం 4 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్,అక్టోబర్ 21**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ద్వారకాతిరుమల మండలం జి కొత్తపల్లి గ్రామంలో దూబచర్ల నుండి లక్కవరం ప్రధాన రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు
చేపిస్తున్న జి కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రేగంటి రాంబాబు, గ్రామ సర్పంచ్ కాస్సే శ్రీహరి, కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే అప్పటికే మరింత అద్వానంగా ఉన్న రహదారు మరమ్మత్తుల నిమిత్తం 40లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేయించారు. కొంతకాలం తర్వాత వర్షాలు కారణంగా రోడ్డు పాడైపోయింది. అందువల్ల ప్రధాన రహదారికి శాశ్వతమైన పరిష్కారంగా ఎమ్మెల్యే 4 కోట్లు
రూపాయలు నిధులు మంజూరు చేయించారు .భీమవరం కు చెందిన ఈ రోడ్డు కాంటాక్ట్ అగ్రిమెంటు కూడా పూర్తి చేశారు. వర్షాలు తగ్గిన వెంటనే అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదగా పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు .ప్రస్తుతానికిరహదారివెంటప్రయాణికులుఇబ్బందులు దృష్ట్యా జి .కొత్తపల్లి గ్రామంలో మరమ్మత్తులు జరుగుతున్నాయి. శాశ్వత రోడ్డు ఉండేవిధంగా చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, పంచాయతీ కార్యదర్శి బషీర్ తదితరులున్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు 50000 రూపాయలు విరాళం




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:21**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధి లో పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయంనకు బలభద్రపురం గ్రామ వాస్తవ్యులు కొవ్వూరి వీరరాఘవరెడ్డి శ్రీమతి సరోజని దంపతులు స్వామివారికి 50 వేల రూపాయలు విరాళంగా కమిటివారికి అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి) మాట్లాడుతూ ఆలయ నిర్మాణం దాతలు మరియు భక్తులు సహకారంతో అతి సుందరంగా రూపుదిద్దుకుంటుంది అని అతి తొందరలోనే గ్రామ పెద్దలు,ప్రజలు,భక్తులు,నాయకులు అందరి సహకారంతో దేవాలయప్రతిష్ట కార్యక్రమం జరిపిస్తామని ఆయన తెలియజేసారు.

# వెల్దుర్తి ఎంఆర్ఓ కి ప్రాజెక్టు పనులు మొదలుపెట్టాలని అర్జీ అందజేసిన వరికెపూడిశెల జలసాధన సమితి సభ్యులు




**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 21 :**

21-10-2025 అనగా మంగళవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారి కె.రాజశేఖర్ నాయక్ కి వరికపుడిసెల జలసాధన సమితి ఆధ్వర్యంలో అర్జీ ఇవ్వడం జరిగింది.

**ఈ కార్యక్రమంలో ప్రధానంగా...**

1) త్వరలో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించాలని, (2) రాబోయే బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయింపులు ఈ అంశాలపై దృష్టి సారించి ఎంఆర్ఓ వంతుగా ప్రభుత్వ అధికారుల మరియు నాయకుల దృష్టికి తీసుకెళ్లాలని వెల్దుర్తి స్థానిక ఎంఆర్ఓ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరికపుడిసెల జలసాధన సమితి సభ్యులు... కుర్రి పున్నారెడ్డి, బత్తుల వీరయ్య యాదవ్ (మాజీ సర్పంచ్),
జార్జి మాచర్ల ,తూము శ్రీనివాసరావు, కోన సాంబయ్య, కె.శివ ప్రసాద్ మరియు పల్నాడు శ్రీను మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరికపుడిసెల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభింస్తారని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది.

# రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బత్తుల బాబురావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 21**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలందరూ దేదీప్య కాంతులతో శోభాయమానంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగే దీపావళి పండుగ అని, తెలుగు ప్రజలందరికీ జనసేన పార్టీ నాయకులు మరియు న్యాయవాది బత్తుల బాబురావు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తుల బాబురావు మాట్లాడుతూ... మన భారతదేశంలో చేసుకొనే ప్రతి పండుగకీ ఒక పరమార్థం ఉంది. దీపావళి పండుగ మనకు జీవన శైలిని నేర్పుతుంది అని,చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగని జరుపుకుంటామని అన్నారు. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను, ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు, రూపాలు మార్చుకొంటూ తమను ఓడించారనే అక్కసుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి, ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలని, ముఖ్యంగా ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలన్నారు. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగని పర్యావరణహితంగా జరుపుకోవాలని జనసేన నాయకులు మరియు న్యాయవాది బత్తుల బాబురావు తెలియజేశారు.

# సిఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

## ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 21**

వడ్డేరలకు లీజు ప్రీమియం లో 50% రాయితీ, వడ్డేరలకు మైనింగ్ లీజు లో 15% రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, మాచర్ల నియోజక వర్గాన్ని నిరంతరం అభివృద్ధి దిశగా నడుపుతున్న మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి పాలాభిషేకం చేశారు. పాలాభిషేకం చేసిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు,కొమెర అనంతరాములు, మంజుల వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ళ (కొట్టు) వెంకటేశ్వర్లు, దేరంగుల చెన్నకేశవులు, ఉప్పుతోళ్ళ చెన్నకేశవులు, కేసీపి కొమెర శ్రీను, దేరంగుల కాశయ్య , తిరుమలకొండ జమలయ్య ,బత్తుల వెంకటేశ్వర్లు, కొమెర లక్ష్మీ ,వేముల మంగమ్మ ,మంజుల సునీత మరియు వడ్డెర కులస్తులు ఉన్నారు.

# ఎంపీ సీఎం రమేష్ కు ఘనంగా సన్మానం



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్21:**

రాజంపేట పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాల ప్రారంభోత్సవానికి మంగళవారం విచ్చేసిన కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్, అనకాపల్లి బిజెపి పార్టీ లోకసభ సభ్యులు సీఎం రమేష్ ను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి శాలువా వేసి గజమాలతో సత్కరించడం జరిగింది. విద్యా మందిర్ భవనాల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు పార్లమెంట్ సభ్యుని కోటా కింద నిధులు మంజూరు చేసిన సీఎం రమేష్ కు ఆ పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, యువ నాయకులు వినోద్ రెడ్డి రేబిళ్ళ బాలమున్నయ్య గంగ పేరూరు కృష్ణారెడ్డి మలకాటిపల్లి దేశం లీడర్ బీదనగారి శ్రీనివాస్ రెడ్డి ఒంటిమిట్ట మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

# గురజాల పాపారావు మృతదేహానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు




**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డులో జ్యూస్ షాప్ నడుపుకుంటున్న చిన్నమండం మండలం దిగువగొట్టివీడుకు చెందిన గురజాలపాపారావు ఇంటిలోనే ఆత్మహత్య చేసుకొని మరణించగా పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు విచ్చేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతినితెలియజేసి పరామర్శించారు.

# సంకరపు జయరాం సొంత నిధులతో వడ్డే పల్లెలో విద్యుత్ నియంత్రణ యంత్రం తయారీ




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

లక్కిరెడ్డిపల్లి మండలం దిన్నేపాడు గ్రామం వడ్డేపల్లిలో విద్యుత్ నియంత్రణ యంత్రం పనిచేయడం లేదని ప్రజలు తెలియజేయగా రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజ్ సెక్రెటరీ సంకరపు జయరాం వారి సొంత నిధులతో విద్యుత్ నియంత్రణ యంత్రాన్ని
తయారు చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో దిన్నేపాడు టిడిపి గ్రామ అధ్యక్షులు దిన్నేపాటి ఓబులేష్,గంగరాజు ఆది,సి ఎల్ రాజు రంగన్న మరియు టిడిపి కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగినది

# ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే ప్రధాన లక్ష్యం.. మంత్రి మండిపల్లి




**రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

మంగళవారం రోజు సాయంత్రం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు..
ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి ని ఘనంగా సన్మానించారు

# వ్యాపారులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేసిన మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 21**

లక్కిరెడ్డిపల్లె టౌన్ సమీపంలో రామాపురం రోడ్డుకు ఉన్న మార్కెట్ యార్డ్ నందు జీవాల సంత ఈనెల మొదటి వారం నుంచి ప్రారంభమైంది మంగళవారం రోజు ఉదయాన్నే వచ్చినటువంటి రైతులకు వ్యాపారస్తులకు అందరికీ అల్పాహారాన్ని మార్కెట్ యాడ్ చైర్మన్ ఎస్ఎండీ షఫీ నాయక్ ఏర్పాటు చేశాడు వచ్చినటువంటి రైతులు వ్యాపారస్తులు చైర్మన్ కు ధన్యవాదాలు తెలియజేశారు షఫీ నాయక్ మాట్లాడుతూ సంత ను విజయవంతం చేసినందుకు రైతులకు వ్యాపారస్తులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నాడు ప్రతి మంగళవారం ఇలాగే జరుగుతుందని చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులు ఇతర మండలాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో వీరభద్ర నాయుడు, మల్లి నాయుడు, మహమ్మద్, రైతులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలపై మదనపల్లిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు: సబ్ కలెక్టర్



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 21:-**

భారీ వర్షాల నేపథ్యంలో మదనపల్లెలో కంట్రోల్ రూం ఏర్పాటుచేసినట్లు సబ్ కలెక్టర్ కళ్యాణి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఆమె ఒక ప్రక్కన విడుదల చేశారు. మదనపల్లె రెవిన్యూ డివిజన్ లో 21నుండి 24వరకు భారీ వర్షాల పరిస్థితిని పర్యవేక్షించడానికి మదనపల్లె సబ్-కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్‌రూం ప్రారంభించినట్లు తెలిపారు.
ఏదైనాఅత్యవసరపరిస్థితి ఉంటే సబ్ కలెక్టరేట్ లోని అత్యవసర నెంబర్:08571231181కుఫోన్ చేయాలన్నారు.

# చమర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 21:**

టిడిపిరాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి. జగన్ మోహన్ రాజు 54 వ జన్మదినం సందర్భంగా సోమవారం ఒంటిమిట్ట మండలటీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన సభలో జగన్ మోహన్ రాజుకు ఒంటిమిట్ట టిడిపి నాయకులుకేకు తినిపించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు
. ఈ కార్యక్రమంలో మండలటీడీపీ సీనియర్ నేత ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ వి. నరసింహులు, మాజీ ఉపసర్పంచ్ బి. నాగరాజు, నరవకాటిపల్లి టీడీపీ గ్రామకమిటీ ఆర్గనైజర్ యం. రవి శంకర్, కార్యదర్శి బి. గోవిందు పాల్గొన్నారు.

# .శ్రీ వారి సాయంకాలార్చన సమయంలో మార్పు



**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా,**
**అక్టోబర్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సూర్యాస్తమయ కాలాన్ని అనుసరించి శీతాకాలం ప్రారంభం కావడంతో సాయంకాలార్చన సమయాన్ని రేపటి నుంచి మార్పు చేస్తున్నట్లు ఆలయ ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి తెలిపారు .సాధారణంగా రోజు సాయంత్రం 5:30 గంటలకు నుండి 7:00గంటల వరకు సాయంకాలర్చన నిర్వహిస్తారు. అయితే శీతాకాలం కారణంగా ఈ సమయాన్ని సాయంత్రం 5:00 గంటల నుండి 6:30 గంటలకువరకుమార్పుచేస్తున్నట్లు. ఈ మార్పును భక్తులు గమనించాలని ఆయన కోరారు.

# బిజెపి సీనియర్ నేత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 21 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం మండలం లో వెదుళ్ళ కుంట గ్రామానికి చెందిన భారత జనత పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వీర రాఘవులు వారి తండ్రి బొడ్డు రామకృష్ణ పరమహంస ఇటీవలే స్వర్గస్తులయ్యారు.
మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు.
ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు స్థానిక కూటమి నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా అమరవీరుల దినోత్సవం



**జనసముద్రం న్యూస్,అక్టోబర్ 21 .పుల్లల చెరువు**

మండలకేంద్రమైన పుల్లల చెరువు పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లల చెరువు హై స్కూల్ విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ,రాజ్యాంగ పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ఎంతో మంది పోలీసులు అమర వీరులయ్యారని ఆయన అన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులు చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకమన్నారు. కుటుంబాలను వదిలి పెట్టి పగలు,రాత్రి అనే తేడా లేకుండా సమాజం లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలుశ్రమిస్తున్నారన్నారు. శాంతిభద్రతలుకాపాడుతూ,ప్రాణత్యాగానికైనా పోలీసులు సిద్ధమన్నారు. శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు చేస్తున్న కృషి మారువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ దుర్గి స్కూల్ విద్యార్థునుల తల్లిదండ్రులతో కలిసి జీసిడిఓ రేవతి కి వినతి పత్రం అందజేసిన కుక్కమూడి ప్రసాద్





**జనసముద్రంన్యూస్, దుర్గి, అక్టోబర్ 21:**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి మంగళవారం తనిఖీ కి వచ్చిన పల్నాడు జిల్లా జిసిడిఓ రేవతి మేడం ను కలిసి కేజీబీవీ లో ఉన్న పలు సమస్యలపై దళిత బహుజన బీసీ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు
పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ కేజీబీవీ విద్యార్థునుల తల్లిదండ్రులతో కలిసి వినతి పత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ దుర్గి కేజీబీవి లో ఎస్సీ,ఎస్టీలపై ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి చిన్నచూపు చూస్తూ విద్యార్థులను సిబ్బందిని వేధింపులకు గురిచేస్తుందని, విద్యార్థుల కోసం తల్లిదండ్రులు వస్తే దురుసుగా మాట్లాడుతుందని, స్కూలు లోపల పిల్లలకు వారి వస్తువులకు భద్రత లేదని, మౌలిక వసతులు సక్రమంగా లేవని, బాత్రూమ్స్, లెట్రిన్స్ చెడు వాసన వస్తున్నాయని, సిబ్బంది కొరత ఉందని భర్తీ చేయాలని, తొలగించిన వంట వారిని మరల తీసుకోవాలని ఆమెను కోరారు.
ఈ విషయాలపై జి సి డి ఓ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.
వినతిపత్రం అందజేసిన వారిలో జంగం శ్రీనివాసరావు, పూర్ణచందర్రావు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయప్రజాహక్కులపరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురుజాల అప్పారావు, హ్యూమన్ రైట్స్ సభ్యురాలు షేక్ మస్తాన్ బి తదితరులు ఉన్నారు.

# కారంపూడి వాసవి జాగృతి క్లబ్ పర్యవేక్షణలో అన్నప్రసాద భోజనాలు పంపిణీ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, అక్టోబర్ 21**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణంలో గల గాంధీ బొమ్మ సెంటర్లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద వాసవి జాగృతి క్లబ్, కారంపూడి పర్యవేక్షణలో అమావాస్య రోజున గుప్పెడు బియ్యం సేకరించిన బియ్యాన్ని మరియు కూరలు, సాంబారు, పెరుగు ఇతర ఖర్చుల నిమిత్తం ఇచ్చిన14మంది దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో వాసవి జాగృతి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ భవిరిశెట్టి. రామారావు, డిప్యూటీ గవర్నర్ ముచ్చర్ల రామ కోటేశ్వరరావు, డిస్టిక్ ఇంచార్జ్ గుండా వెంకట ఉమామహేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు కరాలపాటి ఆదినారాయణ, ట్రెజరర్ ఆతుకూరి భాస్కర్, వూటుకూరి రాము, వెచ్చ వాసు, చీతిరాల. వెంకట కోటేశ్వరరావు, కలవల వెంకటేశ్వర్లు, జాగృతి మహిళా సభ్యులు మద్దు హైమావతి, మిట్టపల్లి రమాదేవి, కజ్జం రామలక్ష్మి, ఆతుకూరి అంజని, ఊటుకూరి వెంకాయమ్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, మాడిశెట్టి పుష్పలత, కోట వరలక్ష్మి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చింతలపూడి పోలీస్ వారు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ర్యాలీ

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 21**
చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ ఆధ్వర్యంలో చింతలపూడి ఎస్సై సతీష్ కుమార్ వారి యొక్క సిబ్బందితో కలిసి నిర్వహించారు.
చింతలపూడి పట్టణంలో, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమర పోలీసులకు నివాళులు అర్పిస్తూ, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించినారు..
ఈ ర్యాలీని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ర్యాలీ ముఖ్య ఉద్దేశాలుఈ ర్యాలీ ద్వారా ప్రజలకు కింది విషయాలపై అవగాహన కల్పించారు
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ కామెమొరేషన్ దయచేసి) యొక్క పుట్టు పూర్వోత్తరాలను (చారిత్రక నేపథ్యం) గురించి ప్రజలకు వివరించారు. దేశ సరిహద్దులలో, అంతర్గత




భద్రతలోపోలీసులుచేసినత్యాగాలనుస్మరించుకోవాలని తెలిపారు.
శాంతి భద్రతల పరిరక్షణలో, నేర నియంత్రణలో మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసులు అందిస్తున్న నిరంతర సేవలను కొనియాడారు.
పోలీసులు ప్రజలకు కేవలం చట్టాన్ని అమలు చేసేవారే కాకుండా, ఆపదలో ఆదుకునే మిత్రులు అని తెలియజేశారు. డయల్ 112 వంటి అత్యవసర సేవలతో పాటు, సమాజంలో భద్రత, న్యాయం అందించడంలో పోలీసుల పాత్రను వివరించారు.
ర్యాలీని ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీ సొంగ రోషన్ గారు, పోలీసులు లేకుండా ఏ సమాజం కూడా ప్రశాంతంగా ఉండలేదని, నిరంతరం 24 గంటలు శ్రమించే పోలీసుల కుటుంబాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. అమరుల త్యాగాలను స్మరించుకోవడమే వారికి ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు.
ఈ ర్యాలీ ద్వారా చింతలపూడి ప్రజలు పోలీసుల సేవ పట్ల తమ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేశారు.

# ఆటో బోల్తా.ఒకరు మృతి ముగ్గురికి తీవ్ర గాయాలు



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 21**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, వెలగల పాలెం పంచాయితీ ఏనుగు రాయి ఘాట్ మధ్య కర్రల లోడుతో ఆటో డౌన్ దిగుతున్న సమయంలో ఒక్కసారిగా బ్రేకులు ఫెయిలై ఆటో బోల్తా పడటంతో అక్కడికక్కడే రీమల కళ్యాణ చక్రవర్తి అనే యువకుడు దుర్మరణం చెందాడు.ఆయనతోపాటు మారే అప్పారావు,
మురగాడ కొండబాబు,వెలుసూరి నీలయ్య అనే వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా వారిని ఆటోలలో ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది.వివరాల్లోకి వెళితే కృష్ణ దేవిపేట (ఏజెన్సీ లక్ష్మీ పురం)ఎస్సీ అంబేద్కర్ వీధి చెందిన ముగ్గురు వ్యక్తులు రీమేల కళ్యాణ్ చక్రవర్తి అనే యువకుడు పేయింటింగ్ పనిచేసే వాడు,మారే అప్పారావు డ్రైవర్ గా,వెలుసూరి నీలయ్య.మంగళవారం ఉదయం ఆటోలో (AP39Ul 0837ఆటో నెంబర్) బయలు దేరి వెలగలపాలెం పంచాయితీ కొత్తపాలెం పైన ఏనుగు రాయి ఘాట్ మీద వంట చెరకు కోసం వెళ్ళి కొంత ఆటోలో లోడ్ చేసుకోని తిరుగు ప్రయాణంలో ఏనుగు రాయి ఘాట్ వద్ద ఆటో బ్రేక్ ఫేయిలై పెద్ద బండరాయిని డీ కొని పల్టికొట్టడంతో రీమల కళ్యాణ్ చక్రవర్తి ఘటన స్థలంలోనే మృతిచెందారు. యువకుడు మృతితో కృష్ణ దేవిపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి.
ముగ్గురు వ్యక్తులకు గాయాలు కాగా మారే అప్పారావు కు తలకు బలమైన గాయాలు కావడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మురగాడ కొండబాబు,వెలుసూరి నీలయ్య స్వల్ప గాయాలయ్యాయి.ఈ సమాచారం తెలుసుకున్న కొయ్యూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులు నన్ను ఎక్కడైన కొలిచి తలిస్తే... అక్కడే ప్రత్యక్షమవుతనన్న అంజన్న







**-వద్దె పాలెంలో గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ విశిష్టచరిత్ర.**
**-15 దశాబ్దాల క్రితం వీరాంజనేయ విగ్రహం ఆలయంలో వుండేది.**
**-జోలి గుడిబండలో వెలసిన వీరాంజనేయ విగ్రహం.**
**-ఇక్కడ ఉయ్యాలలో తుల తూగుతున్న ఈరన్న, వీరాంజనేయ స్వామిలు.**
**-విభిన్నతకు ఈ దేవాలయం ప్రతిరూపం.**
**-కర్ణాటకలోని వేదావతి నదికి తొలి గంగ పూజతో ప్రారంభం...**
**-కర్ణాటక లోని జౌలి గుడిబండలో నేటికీ కనిపిస్తున్న అనేవాళ్లు.**

**కుందుర్పి, జనవరి 21, జనసముద్రం న్యూస్):**
భక్తులు, వడ్డే కులస్తులు ఆరాధ్య దైవం ఇంటి ఇలవేల్పులుగా విరిలుతున్న శ్రీ గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామి నన్ను మీరు నేను ఎక్కడ వున్నా నన్ను వీరాంజనేయ అని స్మరణ చేసేలా తలుచుకొని కొలిచి శరణు కోరితే, అక్కడే నేను గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామిగా నేను ప్రత్యక్షమవుతానని భక్తులు ప్రజలకు భరోసా ఇచ్చారని ఆ గ్రామ ప్రజలు, పూర్వికులు తెలిపారు. అనంతపురం జిల్లా లోని కళ్యాణదుర్గం తాలూకాలోని కుందుర్పి మండలం మల్లయనూరు గ్రామపంచాయతీలోని వద్దే పాలెం గ్రామంలో 102 కిలోమీటర్ల దూరంలో శ్రీ గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామి ఆలయం అత్యంత సుందరంగా వెలిసినది. గ్రామంలోకి ప్రవేశించడం భక్తులు కోసం గ్రామ చివరన 150 అడుగుల ఎత్తు గల శ్రీ వీరాంజనేయ గాలిగోపురం నిర్మించినారు. ఈ నెల 16నుండి వీరాంజనేయ స్వామి జాతర మహోత్సవాలు4రోజులు పాటు ప్రారంభంమై 19న ముగిస్తుంది. అయితే ఆ దేవాలయ చరిత్ర పై ఆ గ్రామ పూర్వీకులు తెలిపిన వివరాలు ఇలా. వడ్దేపాలెం గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామి చరిత్ర నేపథ్యంలోకి వెళితే. ఆ గ్రామస్తులు కులదైవం ఆరాధ్య దైవంగా ఇంటి ఇలవేల్పులుగా గత 150 సంవత్సరాల క్రితం గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామి ఇక్కడ విరిజల్లుతున్నాడు.
తొలత దేవాలయంలో వీరాంజనేయ స్వామి నాలుగో అడుగుల నిడువగల రాతి విగ్రహంను రెండు ఇనుప సరపళ్లతో ఉయ్యాలలోను అదిష్టింపజేసి తుల తూగుతూ కొలువుతీరిలా వుండేవారు.
ఈ క్రమంలోనే వద్దే కులస్తులు ఆనాటి కాలంలో శత్రు రాజుల దాడిచే విముక్తి కోసం రాజులు కోట గోడలను,కట్టడాలను నిర్మాణానికి నిర్మించుకొనేవారు. గోడ కట్టడాలనునిర్మించడానికి కర్ణాటకలోని చిత్రదుర్గం జిల్లా కేంద్రంలో మదికెర నాయకుని సారథ్యంలో వలస వెళ్లి పనిచేసేవారు. తద్వారా గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామి మూలవిరాట్ విగ్రహంను ఆ గ్రామ వద్దే కులస్తులు పని కోసం ఎక్కడికి వెళితే అక్కడికి ఇనుప సంఖ్యలతోనూ స్వామివారిని గుడి బండిలో తీసుకెళ్లేవారు.
చిత్రదుర్గంలో మెదకెర నాయకుడు వద్దే కులస్తులను కోట గోడలను నిర్మిస్తుండగా వారిని అక్కడ బంధించగా, తొలత వీరాంజనేయ దేవుడికి కాకుండా మెదకెర నాయకుడు రాజుకు మీరు వందనాలు చేయాలని ఆదేశించారు. అందుకు వద్దె కులస్తులు వందనం చేయమని నిరాకరించారు. వీరాంజనేయ స్వామి ఒక వ్యక్తికి పూనకం వచ్చినాడు. అక్కడ యుద్ధంలో కొనసాగుతుండగా, మీ దగ్గర నాయకులు రాజులకు స్వామివారు మీరు ముందుగా నేను వెళతానని, నన్ను చూసి నా వెంబడి మీరు రండి అని ఆ కులస్తులకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే దేవుడు వీరాంజనేయ స్వామి గుడిబండ లోనే తీసుకెళ్ళుతుండగా కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గం జిల్లా చెల్లకెర తాలూకా పరుసరాం పురం మండలం, చౌలూరు గ్రామం సమీపంలో వేదవతి నది ప్రవాహం జోరుగా కొనసాగగా, వద్దే కులస్తులకుఅడ్డు నిలిచింది. తద్వారా గంగమ్మ తల్లి మా అమ్మ నీకు తొలి పూజ ప్రత్యేక వీరాంజనేయ జాతర మహెత్సవాలు నిర్వహిస్తామని ఆ కులస్తులు శరణ శరణు అంటూ వేడుకునేలా తెలుపగా, నది ప్రవాహం జోరు కొనసాగేది వంక వున్నపలంగా అడ్డు నిలిచేలా తొలగిపోయింది. దీంతో ప్రతి ఏటా వీరాంజనేయ స్వామి జాతర మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. ఆరోజు పరశు రాంపురం వేదవతి నది వద్దకు స్వామివారి జలదికి తరలించి గంగపూజ కొనసాగుతున్న విషయం విదితమే. అందులో భాగంగా పని నిమిత్తం కర్ణాటకలోని కోలార్ జిల్లా జోలి గుడిబండకు గుడిబండలో వడ్డే కులస్తులు పని నిమిత్తం వీరాంజనేయ స్వామిని వెంబడి తీసుకుని వెళ్లారు. కాగా అక్కడ గుడి బండిని రెండు చక్రాల మధ్యన ఇనుప గడారు మధ్యలో విరిగిపడింది. దీంతో జోలిడ గుడిబండలోనే అక్కడ వాతావరణం ప్రశాంతంగా చల్లగా అనుకూలించడంతో రాతి విగ్రహం వీరాంజనేయ స్వామి భూమిలోనికి దిగబడిపోయింది. కర్ణాటకలోని జౌలి గుడిబండ గ్రామంలో ఇప్పటికీ వీరాంజనేయను తీసికెళ్ళినతున్న గుడిబండి విరిగినట్టు ఆనవాళ్లు కనిపిస్తున్నాయని ఆ గ్రామస్తులు తెలిపారు. అప్పుడు ఒక చిన్న పిల్లవాడికి ఆ వీరాంజనేయ స్వామి పూనకం వచ్చి నేను స్వామిని మీరు భక్తులు వడ్డే కులస్తులు నన్ను ఎక్కడ అయిన సరే భక్తిశ్రద్ధలతో తలచుకుంటే అక్కడే స్వయంగానే గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామిగా ప్రత్యక్షమవుతానని స్వామి వారు ఆ కులస్తులకు వీరాంజనేయ స్వామి ఒక బిల్లును అందించి భరోసా ఇచ్చారు.అందుకే వడ్దేపాలెం గ్రామంలో వెలిసిన గుడిబండ ప్రత్యక్ష వీరాంజనేయ స్వామి అని నామకరణం వచ్చినదని ఆ గ్రామ పూర్వికులు, పెద్దలు ద్వార సమాచారం తెలిపారు.ఈ వార్త కథనాన్ని మలిచిన జర్నలిజం రంగంలో పాతికేళ్ళ అపార అనుభవం వున్న సినియర్ పాత్రికేయులు బి, కోదండరాములుని పాఠకులకులు గమనించ గలరు.

# పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు జడ్పీటీసీ నూకరాజు అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసిన దృశ్యం.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్, 21 తేది**
కొయ్యూరు మండలం జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు సోమవారం హత్యకు గురై మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నూకరాజు స్వస్థలమైన చిట్టెంపాడు గ్రామానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మంగళవారం సందర్శించారు. ఆయన నూకరాజు భౌతికకాయానికి నివాళులు అర్పించి, అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు స్వయంగా పాడే మోసి, నూకరాజుకు చివరి వీడ్కోలు పలికారు.

# వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ తోట నరసింహాన్ని ఘనంగా సన్మానించిన గోకవరం మండల వైసీపీ నాయకులు.



**గోకవరం. జనసముద్రం న్యూస్ అక్టోబర్. 21.**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మంత్రివర్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహం గారు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజి గారు సిపరసుతో గోకవరం మండలంలోని వివిధ గ్రామాలాకు చెందిన 19మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు పలు అనుబంధ సంఘాల విభాగాలలో ఉన్నత పదవులు పొందడం జరిగింది.
దీనిలో భాగంగా మంగళవారం గోకవరం మండలంలో పదవులు దక్కించుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోకవరం మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ తోట నరసింహం గారిని
మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా తోట నరసింహంగారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నీ బోలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు. అనంతరం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారు తలపెట్టిన కోటి సంతకాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram